ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
గురువారం 24 ఆగస్టు 2017





'జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు మాకొద్దు బాబోయ్..'అంటున్నారు కాంట్రాక్టర్లు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, స్కూళ్లు, అంగన్‌వాడీ, సామూహిక భవనాల నిర్మాణాలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. ఈ పనులను చేపట్టడానికి కాంట్రాక్టర్లు ససేమిరా అంటున్నారు. పెరుగుతున్న సిమెంటు, ఇసుక ధరలకు తోడు.. జీఎస్టీ పోటూ కాంట్రాక్టర్లకు పెనుభారంగా మారింది. దీంతో లాభం మాట దేవుడెరుగు.. ఖర్చు పెట్టిన డబ్బు చేతికి అందే అవకాశం లేకపోవడంతో పనుల మీద అనాసక్తి చూపుతున్నారు. చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు వస్తదో తెలియదు.. చేసిన పనులకు సర్పంచులకు కమీషన్లు ఇచ్చుకోలేక కాంట్రాక్టర్లు చేతులెత్తేస్తున్నారు.

7లో



ఆ పనులు.. మాకొద్దు..


సిమెంట్


ఇసుక

ఉపాధి హామీ పనులపై కాంట్రాక్టర్లు అనాసక్తి ● మరింత భారమైన ఇసుక, సిమెంట్ ధరలు ● ఇనుము, సిమెంట్‌కు జీఎస్టీ పోటు

శంషాబాద్‌లో భారీగా

గంజాయి పట్టివేత

మెయిన్‌లో

- సుమారు రూ.30లక్షల విలువ..
- ఔటర్‌రింగురోడ్డుపై రెండు వాహనాల సీజ్
- ఐదుగురి అరెస్టు.. పరారీలో ముగ్గురు నిందితులు
- ఆరు మొబైల్స్, రూ.4,500 నగదు స్వాధీనం


పట్టుబడిన నిందితులు, గంజాయి సంచులు

ఆ ఊరిలో 30 ఏళ్లుగా..

ఒకే గణనాథుడు

ఆదర్శంగా నిలుస్తున్న లింగారెడ్డివాసులు..

- వివరాలు 20లో..



ఉండ్రాళ్ల పండుగకు బెల్లం కొరత

- ఎక్సైజ్ చర్యలతో నిలిచిన విక్రయాలు
- అక్కడక్కడ అమ్ముతున్నా కిలో ధర రూ.120 పైమాటే..
- బెల్లం దొరకక ప్రజల ఇబ్బందులు
- ఎందుకొచ్చిన ఇబ్బందులంటున్న వ్యాపారులు

20



- అవినీతికి కేరాఫ్‌గా మారుతున్నాయి
- ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు
- నిధుల ఖర్చుపై లెక్కచూపని సర్పంచ్‌లపై ఉక్కుపాదం..
- బండ్లగూడ పంచాయతీలో రూ. కోటి దుర్వినియోగం
- అభ్యంతర ఖర్చులు రూ. 2 కోట్ల పైమాటే..
- అధికారుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ..
- బండ్లగూడ సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు..
- నిర్ణీత గడువులోపు జవాబివ్వకుంటే చర్యలు

7లో



పంచాయతీల్లో...

లెక్క తప్పుతోంది..

రెండేళ్ల చిన్నారిపై

అత్యాచారం

- ఆలస్యంగా వెలుగులోకి..
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల ఆందోళన

3

మృత్యువాతపడుతున్న ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు

పాల్మాకులలో 14 జీవాల మృతి..?
ఆలస్యంగా వెలుగులోకి..

3

చట్టసభలను అవమానిస్తున్న మోదీ

7లో..

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

హోటళ్లలో కల్తీపై నజర్

- సరుకుల కల్తీని అరికట్టేందుకు చర్యలు
- ఫిర్యాదులపై వెంటనే స్పందించిన అధికారులు
- ఇప్పటి వరకు 31కేసులు నమోదు
- రూ.1.34లక్షల వరకు జరిమానా
- ఫుడ్‌సేఫ్టీ శాఖ అధికారి అశోక్



కీసరరూరల్: మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లా వైశాల్యంలో చిన్నదైనప్పటికీ జనసాంధ్రతలో అధికం. నగరశివారు ప్రాంతాల్లో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటుచేశారు. నగారానికి చేరువలో ఉండడంతో జీవనోపాధి పొందడానికి వివిధ రకాల పనులు నిర్వహించ డానికి రాష్ట్రంలోని నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు విచ్చేసి నివాసం ఉంటున్నారు. నిత్యం తమ కార్యకలాపాల్లో నిమగ్నమై, సమయానికి దొరకకపోవడంతో ఇంటి భోజనం కంటే కూడా, అందుబాటులో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లపై ఆధారపడుతున్నారు. ఇదే అదనుగా భావించిన హోటళ్ల నిర్వాహకులు నాసిరకమైన, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను వినియోగదారులకు అంటగడుతున్నారు. అదేవిధంగా ధనార్జనే ధ్యేయంగా నిత్యావసరాల సరుకులను కల్తీ చేసి వినియోగదారులకు అమ్మి దండిగా డబ్బులు దండుకుంటున్నారు. వీటన్నింటినీ అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలపై జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి అశోక్ 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లోని హోటళ్లలో, దాబాల్లో, రెస్టారెంట్లలో నాణ్యమైన ఆహారాన్ని అందించడంలేదు. పాడైన ఆహారాన్ని భుజించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న, ప్రమాణాలు పాటించని హోటళ్లల్లో విక్రయిస్తున్న తినుబండారాలు తినడంతో జనాలు ఆసుపత్రుల పాలవుతున్నారు. జిల్లాలో నాసిరకమైన ఆహారాన్ని, సరుకుల కల్తీని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పలు హోటళ్లలో నిల్వ ఉంచిన ఆహారాన్ని విక్రయిస్తున్నారని ప్రజలు తరచూ ఫిర్యాదులు చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలోని తినుబండారాలు అమ్మే హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, స్వీట్‌హౌస్‌లు, రోడ్డు పక్కన ఏర్పాటయ్యే చిన్నపాటి హోటళ్లను తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నాం. నాసిరకమైన, నిల్వ ఉన్న ఆహారాన్ని వినియోగదారులకు అందించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నాం. తనిఖీల్లో సేకరించిన నమూనాలను పరిశోధనకు పంపించడం జరుగుతుంది. పరీక్షల్లో ఆరోగ్యానికి హానికరమని తేలిన పక్షంలో వారిపై కేసులు నమోదు చేస్తాం. ప్రభుత్వం సూచించిన ప్రమాణాల ప్రకారం లేనిచో వారిని జిల్లా ఉప పాలనాధికారి(జాయింట్ కలెక్టర్) ఆధ్వర్యంలో విచారించి, జరిమానా విదించడం జరుగుతుంది. జిల్లాలో జనవరి నుంచి జూలై వరకు 31 కేసులు నమోదు చేసి రూ.1.34లక్షలు జరిమానా విధించి, వసూలు చేయడం జరిగింది. నిత్యావసర సరుకులు కల్తీ చేసేవరిపై ఎల్లప్పుడు నిఘా ఉంటుంది.

వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోడం జరు గుతుంది. తక్కువ ధరకు లభిస్తుందని నాసిరకం సరుకులను కొనుగోలు చేయకూడదు. నాణ్యతా ప్రమాణాలు పాటించి, కట్టుదిట్టంగా ప్యాకింగ్ చేసిన వస్తువులనే కొనుగోలు చేయాలి. ఏవిధమైన ప్యాకింగ్, తయారైన, ఎక్స్‌పైరీ తేదీలు లేని వస్తువులను కొనరాదు.

కంప్యూటర్ విద్య మిథ్యేనా..?

- కంప్యూటర్లు ఉన్న బోధకులు లేక నిరుత్సాహంలో విద్యార్థులు
- ఏ పాఠశాలలో చూసినా మూలన పడిన కంప్యూటర్లు

ఫోకస్



కులకచర్ల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో వృథాగా ఉన్న కంప్యూటర్లు

కులకచర్ల: ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో 2008లో అప్పటి ప్రభుత్వం కంప్యూటర్ విద్యా బోధన ప్రవేశ పెట్టింది. ఈ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సాంకేతిక విద్యను అందించేందుకు కంప్యూటర్లు ఏర్పాటు చేసింది. ఒక్కో పాఠశాలకు రూ.లక్ష వెచ్చించి సౌకర్యాలు సమకూర్చారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా విద్యార్థులకు ఉచితంగా సాంకేతిక విద్యా బోధన చేయాలని నిర్ణయించింది. దీంతో అప్పట్లో తల్లిదండ్రులు ఎంతో సంతోష పడ్డారు. ప్రస్తుతం బోధన చేసే ఉపాధాయులు లేకపోవడంతో కంప్యూటర్ బోధన విద్యార్థులకు దూరమైంది. బోధనా సిబ్బంది లేక, పట్టించుకునే వారు కరువై కంప్యూటర్‌లు దుమ్ముపట్టి పోతున్నాయి. భవిష్యత్‌లో ప్రతి విద్యార్థికి ఏదో రకంగా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా అవసరం కావడంతో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం.

బోధించే వారు లేక..

మండల పరిధిలోని కులకచర్ల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు చౌడాపూర్, మందిపాల్, ముజాహిత్‌పూర్, పుట్టపహాడ్, బండవెల్కిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్‌లు అందజేశారు. అవి నేడు ఉపయోగంలో లేక వృథాగా ఉన్నాయి. ఇవే కాకుండా జిల్లాలోని 18 మండలాల్లోని 170 ఉన్నత పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గతంలో కాంట్రాక్ట్ బోధకులను నియమించారు. వారి గడువు ముగియడంతో శిక్షణ ఇచ్చేవారు లేకుండా పోయారు. కొత్తగా కంప్యూటర్ విద్య కోసం శిక్షకులను నియమిస్తేనే విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ విద్య అందే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు ఆ ఊసే లేకపోవడంతో కంప్యూటర్ విద్య మిథ్యగానే మిగిలిపోయిందని వాపోతున్నారు.



నిరుత్సాహంలో విద్యార్థులు

ప్రభుత్వం 9 సంవత్సరాల క్రితం ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్‌లను ఏర్పాటు చేసింది. సంబంధిత ఫర్నిచర్, జనరేటర్లను అప్పట్లో పంపిణీ చేశారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై శిక్షణ ఇచ్చేందుకు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా శిక్షకులను నియమించారు. 2013లో శిక్షణ ఇచ్చేవారి ఒప్పంద గడువు ముగియడంతో పాఠశాలల్లో కంప్యూటర్ సామగ్రి మూలన పడ్డాయి. దీంతో కంప్యూటర్ తరగతులు చెప్పకపోవడంతో విద్యార్థులు నిరుత్సాహ పడుతున్నారు. అధికారులు స్పందించి శిక్షకులను నియమించి కంప్యూటర్ విద్యను అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఈ విద్యా సంవత్సరంలోనైనా..

ప్రస్తుత ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచింది. ఇప్పటి వరకు కంప్యూటర్ బోధకులను నియమించలేదు. నూతన జిల్లాల ఏర్పాటు సందర్భంలోనైనా ప్రతి పాఠశాలకు ఒక కంప్యూటర్ బోధకుడిని నియమిస్తే కొంత వరకైనా లక్ష్యం నెరవేరే అవకాశం ఉంది. ఇప్పటికే కంప్యూటర్లన్నీ దుమ్ము, ధూళి మధ్య అధ్వానంగా మారాయి.

నేర్పించే వారు లేరు



మాకు కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది. కానీ నేర్పించేవారు లేరు. మా పాఠశాలలో కుట్టు శిక్షణ ఇస్తున్నారు. అలాగే కంప్యూటర్ శిక్షణ ఇస్తే మాకు అవగాహన ఏర్పడుతుంది. ప్రస్తుతం పాఠశాలలో కంప్యూటర్లు వృదాగా దుమ్ము, దూళి పట్టి ఉన్నాయి. వాటిని వినియోగంలోకి తేవాలి.

- అమృత 9వ తరగతి, బాలికల ఉన్నత పాఠశాల కులకచర్ల

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పాఠశాలలో కంప్యూటర్ శిక్షకులు లేక వృథాగా ఉన్నాయి. కంప్యూటర్ శిక్షకులను నియమించాలని అధికారులకు తెలిపాం. కంప్యూటర్ నేర్చుకునేందుకు విద్యార్థులు ఆసక్తితో ఉన్నారు. ఎస్ఎంసీ కమిటీతో చర్చించి ప్రైవేట్ శిక్షకులను నియమించేందుకు ప్రయత్నిస్తున్నాం.

- వెంకటయ్య, హెచ్ఎం బాలికల ఉన్నత పాఠశాల, కులకచర్ల

ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణ



కంప్యూటర్ విద్యను అందించేందుకు ప్రత్యేకంగా బోధన ఉపాధ్యాయుల నియామకాలు జరుగలేదు. పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల్లో ఒకరికి శిక్షణ ఇచ్చి కంప్యూటర్ విద్యా బాధ్యతలు అప్పగించేందుకు విద్యాశాఖ అధికారులు యోచిస్తున్నారు. త్వరలోనే విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో పాటు డిజిటల్ విద్య అందుబాటులోకి వస్తుంది.

- అబీబ్‌హైమద్ ఎంఈవో

సర్వదోష నివారకుడు గరుత్మంతుడు

షాద్‌నగర్: వేదస్వరూపుడైన గరుత్మంతుడిని భక్తితో పూజిస్తే సర్వదోష నివారణ చేకూరుతుందని షాద్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి శ్రీనివాసచార్యులు పేర్కొన్నారు. షాద్‌నగర్ పట్టణ ముఖద్వారంగా వెలిసి, భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట 11 ఫీట్ల ఎత్తులో ఏకశిల విగ్రహంగా గరుత్మంతుడు వెలిశాడు. పరమటి దిశగా ఉన్న ఆలయ ముఖద్వారం వైపు గరుత్మంతుడు, తూర్పు దిశగా ఆంజనేయస్వామి విగ్రహాలను ఏకశిలకు చెక్కించి ప్రతిష్ఠించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కృషితో ప్రతిష్ఠించబడిన గరుత్మంతుడికి ఆలయ బ్రహ్మోత్సవాలు, గరుడ పంచమి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విష్ణువు దర్శనానికి వచ్చే భక్తులు ముందుగా సర్పరాజులనే ఆభరణాలుగా ధరించిన వేదమూర్తి గరుత్మంతుడిని దర్శించుకోవాలి. భక్తితో పూజిస్తే సర్వదోష నివారణతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని శ్రీనివాసచార్యులు తెలిపారు.



శ్రీనివాసచార్యులు, ఆలయ పూజారి



కొలువుతీరిన గరుత్మంతుడు

ఉద్యోగపర్వం

కొత్త జిల్లాల వారీగానే ఉద్యోగ నియామకాలు జరగాలి

- జిల్లా గెజిటేడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి గిరిధర్



షాద్‌నగర్: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల వారిగానే ఉద్యోగ నియమకాలు జరగాలి. ప్రభుత్వం పాత జిల్లాల వారిగా ఉద్యోగ నియమకాల కోసం నోటిఫికేషన్లను ఇస్తామనడం సరికాదు. వెనుకబడిన ఉభయ పాలమూరు జిల్లా ప్రాంతం ఆరు జిల్లాల పరిధిలోకి మారింది. షాద్‌నగర్ ప్రాంతం రంగారెడ్డి జిల్లాలోకి మారింది. పాత జిల్లాల వారిగా ఉద్యోగ నియామకాలను కొనసాగిస్తే షాద్‌నగర్ ప్రాంత వాసి, పాత పాలమూరు జిల్లాలో స్థానికుడు ఎలా అవుతాడు. పాత జిల్లాల వారిగా ఉద్యోగ నియమకాలు జరిగితే మారుమూల ప్రాంత జిల్లాల్లో పనిచేయడానికి ఏ ఒక్కరు ఇష్టపడరు. అక్కడున్న ఖాళీలు అలాగే మిగిలిపోతాయి. అలాగే ఖాళీల భర్తీలోనూ... ఆ తరువాత పదోన్నతుల్లోనూ న్యాయపరమైన సమస్యలు తలెత్తుతాయి. ఉద్యోగ నియామకాలకు సైతం న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయి. ప్రభుత్వం పునరాలోచించి, కొత్త జిల్లాల వారిగానే ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లను ఇవ్వాలి.

మృత్యువాతపడుతున్న

ప్రభుత్వ పంపిణీ గొర్రెలు

పాల్మాకులలో 14 గొర్రెలు మృతి..?

ఆలస్యంగా వెలుగులోకి..

శంషాబాద్ రూరల్ : తెలంగాణ ప్రభుత్వం గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గొర్రెల పంపిణీ పథకాన్ని ఆట్టహాసంగా ప్రారంభించారు. గొర్రెల పంపిణీ పథకానికి శంషాబాద్, పాల్మాకుల గ్రామంలో 20 మంది లబ్ధిదారులకు 400 గొర్రెలను, 20 గొర్రె పొట్టేళ్లను జూన్ 12న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పంపిణీ చేశారు. అయితే కొన్ని రోజులుగా గొర్రెలు మృతువాత పడుతున్నాయి. ఈ సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు 14 గొర్రెలు మృతి చెందినట్లు తెలుస్తోంది. పశువైద్యాధికారి డాక్టర్ సురేఖ వివరణ కోరగా.. 7 గొర్రెలు చనిపోయినట్లు సమాచారం ఉందని తెలిపారు. లబ్ధిదారులు ఒకేచోట ఎక్కువ మొత్తంలో గొర్రెలను ఉంచడంతోపాటు మేకలను కూడా గొర్రెల మందలో ఉంచడం వల్ల మేకలకు వచ్చే వ్యాధులు గొర్రెలకు సోకడంతో అవి చనిపోయాయని చెప్పారు. వాతావరణం అనుకూలించక గొర్రెలు మృతి చెందుతున్నాయని తెలిపారు. సకాలంలో మందులు వేస్తున్నామని చెప్పారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గొర్రెల కాపరులకు సూచించారు. మేకలను గొర్రెల మందలో ఎట్టి పరిస్థితిలో ఉంచరాదని చెప్పారు. పాల్మాకుల గొల్ల, కురుమల సంఘం అధ్యక్షుడు అశోక్‌యాదవ్ గ్రామంలో ఇప్పటి వరకు 14 గొర్రెలు చనిపోయాయని తెలిపారు. శంషాబాద్ మండలంలోని పాల్మాకులలో మాత్రమే గొర్రెల పంపిణీ చేశారు.

అరక నడుస్తూనే కాడెద్దు మృతి



షాబాద్ : వ్యవసాయ పొలంలో అరక నడుస్తూనే ఓ కాడెద్దు మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ మండలంలోని ముద్దెంగూడ గ్రామానికి చెందిన సిద్దాపురం చంద్రయ్య అనే రైతు బుధవారం తన వ్యవసాయ పొలంలోని పత్తి పంటలో రెండు కాడెద్దులతో దంతె కట్టాడు. కొద్దిసేపటి తరువాత కాడెద్దు అరక నడుస్తూనే కింద పడి మృతి చెందింది. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, కాడెద్దు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని రైతు తెలిపాడు.

పశువుల అక్రమ రవాణా అడ్డగింత

ఆదిభట్ల : అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని 5 పశువులను సంరక్షణ కేంద్రానికి తరలించిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిరాల వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఆదిభట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం రావిరాల గ్రామం నుంచి పశువులను బార్కాస్‌కు తరలిస్తుండగా కొందరు వ్యక్తులు 100నెంబర్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు పశువులను తరలిస్తున్న బార్కాస్‌కు చెందిన టాటా ఏసీ డ్రైవర్‌తో సహా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అందులో ఉన్న పశువులు ఒక్కటి దున్నపోతు, నాలుగు కోడె దూడెలను జీఎచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆటోనగర్ సంరక్షణ శాలకు తరలించారు. రావిరాల సర్పంచ్ లక్ష్మణ్ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొత్త అశోక్‌గౌడ్, పాండాల లక్ష్మీపతి, అశోక్‌గౌడ్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పోలీస్‌అధికారులతో మాట్లాడారు.

హాజీపల్లి చిన్నారులతో చిన్నికృష్ణన్



షాద్‌నగర్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజీపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం ప్రముఖ సినీ రచయిత చిన్ని కృష్ణన్ సందర్శించారు. వ్యక్తిగత పనిపై హాజీపల్లి గ్రామానికి వచ్చిన ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల ప్రతిభను, నాటక రంగంలో సాధించిన అవార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నటుడు రంగయ్య వివరించారు. విద్యార్థులచే పాటలు, శ్లోకాలు పాడించి విద్యార్థులను అభినందించి వెళ్లారు.

'ఖేలో భారత్‌లో క్రీడాకారులు పతకాలు సాధించాలి'

రాజేంద్రనగర్ : ఖేలో బారత్‌లో పాల్గొన్న క్రీడాకారులు దక్షిణ భారత్‌లో జరిగే పోటీల్లో విజయం సాధించి ఢిల్లీలో జరిగే ఫైనల్ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ క్రీడాకారుల సత్తాను చాటాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ జాతీయ కార్యదర్శి మురళీధర్‌రావులు అన్నారు. మైలార్‌దేవుపల్లి మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో యువమోర్చా తెలంగాణ శాఖ అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ ఆధ్వ ర్యంలో జరిగిన ఖేలో భారత్ పోటీల్లో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో యువమోర్చా జాతీయ కార్యదర్శి బద్దం మహిపాల్‌రెడ్డి, జాతీయ క్రీడల ఇన్‌చార్జి టి.రవికుమార్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్కా నర్సిహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రెండేళ్ల చిన్నారిపై అత్యాచారం

నిందితుడిపై పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

మహేశ్వరం : మహేశ్వరం మండలం తుక్కుగూడలోని శ్రీ ప్రేమ సినిమా థియేటర్‌లో కార్మికులుగా పనిచేస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలానికి చెందిన లక్ష్మయ్య దంపతులు రెండేళ్ల కుమార్తెపై యువకుడు అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. చిన్నారిపై అత్యాచారం జరిగిన విషయం సినిమా థియేటర్ యజమాని సంతోష్ లాలా తివారి గోప్యంగా ఉంచి తప్పుదోవ పట్టించడానికి చేసిన ప్రయత్నం బెడిసి కొట్టి అత్యాచారం విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగర్‌కర్నూల్‌కు చెందిన లక్ష్మయ్య కుటుంబం శ్రీ ప్రేమ థియేటర్‌లో పనిచేస్తూ థియేటర్ వెనుక భాగంలో ఉన్న గదిలో నివాసం ఉంటున్నారు. ఈనెల 13వ తేదీ రాత్రి పక్క గదిలో ఉంటున్న మహబూబ్‌నగర్‌కు చెందిన నర్సింహ (19) లక్ష్మయ్య రెండేళ్ల చిన్నారిని గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. చిన్నారికి తీవ్ర రక్త స్రావం కావడంతో తల్లి దండ్రులు సినిమా థియేటర్ యజమానికి ఈ విషయం చెప్పి స్థానిక లక్ష్మి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని పాపకు కట్టెపుల్ల గుచ్చుకోవడంతో ఇలా జరిగిందని చెప్పాలని థియేటర్ యజమాని చిన్నారి తల్లిదండ్రులను బెదిరించినట్లు సమాచారం. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న పాపను చికిత్స నిమిత్తం ఉస్మానియా, నిలోఫర్ ఆసుపత్రులకు తరలించగా అక్కడ పాప పరిస్థితిని గమనించిన వైద్యులు పాపపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించారు. 10 రోజుల తరువాత దారుణం భయటపడడంతో పాపపై అత్యాచారానికి పాల్పడిన నిందుతుడిని తప్పించడానికి ప్రయత్నించిన థియేటర్ యజమానిని అరెస్టు చేయాలని పలు మహిళా సంఘాలు ఆందోళనకు దిగాయి.



తుక్కుగూడలో రాస్తారోకో చేస్తున్న ఎంపీపీ తదితరులు

అత్యాచారాన్ని ఖండిస్తూ తుక్కుగూడలో రాస్తారోకో

చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితుడు నర్సింహతోపాటు కేసును తప్పుదోవ పట్టిస్తున్న సినిమా థియేటర్ యజమాని సంతోష్ లాలా తివారిని కూడా అరెస్టు చేసి కఠినంగా శిక్షించి నిర్భయ కేసు నమోదు చేయాలని బుధవారం తుక్కుగూడలో సీఐటీయూ ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి స్నేహ, స్వప్న, కవితలు మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునేలా చిన్నారిపై పాశవిక అత్యాచారానికి పాల్పడిన నర్సింహతోపాటు థియేటర్ యజమానిపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రభుత్వం అత్యాచారానికి గురైన చిన్నారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారీ ఎత్తున ఆందోళనకు దిగక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కర్యక్రమంలో నాయకులు బి.దత్తునాయక్, ఇఎస్ఎన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా చేయాలి

ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలో టీఆర్ఎస్వీకి అనతికాలంలోనే 8 వేల సభ్యత్వం లభించడం ఎంతో ఆనందంగా ఉందని నియోజకవర్గంలో పార్టీనీ తిరుగులేని శక్తిగా తయారు చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. తెలంగాణ సర్కార్ చేపడుతున్న పలు రకాల సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఇతర పార్టీల నుంచే కాకుండా ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు తీసుకుని పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్యాద రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టీఆర్ఎస్వీ సభ్యత్వం 8 వేలకు చేరింది. ఈమేరకు బుధవారం రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీఆర్ఎస్వీ నాయకులు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి సంబంధిత సభ్యత్వ బుక్కులను అందజేశారు. అనంతరం తీగల మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధే ఈరోజు ప్రజలను టీఆర్ఎస్ వైపు మొగ్గుచూపేలా చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. టీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాధరణనుచూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు, యువతకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అనేక రకాలైన విద్యావకాశాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం టీఆర్ఎస్వీ ఇన్‌చార్జీ రాఘవేందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, కుమార్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, నరేష్, ప్రవీణ్, శ్రీనువాస్‌లతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సభ్యత్వ బుక్కులను ఎమ్మెల్యే తీగలకు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

మహిళలు అభివృద్ధి చెందాలి : ప్రొఫెసర్ సునీత

మహేశ్వరం : గ్రామీణవనరుల ఆధారంగా ఆ గ్రామంలోని మహిళలను పలు7రకాలుగా చైతన్యంచేసి వారికి కావాల్సిన శిక్షణ తరగతులను ప్రారంభించి స్కిల్ డెవలప్‌మెంట్‌లో ముందుకు తీసుకువెళ్లడానికి అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం ఎంతో దోహదపడుతుందని గృహ విజ్ఞాన విభాగం కళాశాల డా. పద్మ అన్నారు. బుధవారం మండలంలోని దుబ్బచర్ల గ్రామాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో సందర్శించిన వ్యవసాయశాఖ బృందం దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు నస్రీన్‌భాను, కమల, విజయలక్ష్మి, కమల, ఉషాజ్యోతి, యశోద పాల్గొన్నారు.

చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జిని నిర్మించండి



రైల్వే జీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

రైల్వే జీఎంకు ఎమ్మెల్మే అంజయ్య వినతి

షాద్‌నగర్ : ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యంగా మారిన చటాన్‌పల్లి రైల్వే గేటుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్‌ను బుధవారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. సికింద్రాబాద్ రైల్వే నిలయంలో జీఎంను కలిసి సమస్యను వివరించారు. షాద్‌నగర్ మీదుగా హైదరాబాద్‌కు వచ్చిపోతున్న రైళ్ల సంఖ్య పెరిగిందని, దాంతో షాద్‌నగర్ పట్టణంలో ఉన్న చటాన్‌పల్లి రైల్వేగేటు తరచూ మూసివేయడం వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందికి గురికావాల్సి వస్తుందని పేర్కొన్నారు. 44వ జాతీయ రహదారి, కొత్తపేట, చటాన్‌పల్లి రూట్లలో వెళ్లాల్సిన ప్రయాణీకులు, గేటు వెలుపల ఉండి పట్టణానికి వచ్చిపోయే ప్రయాణీకులు రైల్వేగేటు వద్ద నిల్చుండాల్సి వస్తుందని వివరించారు. అత్యధికంగా ట్రాఫిక్ స్తంభించి రైలు వెళ్లగానే ట్రాఫిక్ క్లియర్ కాకముందే మరో రైలు కోసం గేటు మూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు దేవేందర్ యాదవ్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
చేవెళ్ల
4 రంగారెడ్డి, గురువారం 24 ఆగస్టు 2017
। చేవెళ్ల । మొయినాబాద్ । షాబాద్ । శంకర్‌పల్లి

'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

శంకర్‌పల్లి: ఉచితవైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మ్యాక్సిక్యూర్ ఆసుపత్రి డాక్టర్ వెంకట్రావు పేర్కొన్నారు. శంకర్‌పల్లిలోని విజయ ఆసుపత్రిలో మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి డాక్టర్లచే బుధవారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ల సూచనల మేరకు వైద్య పరీక్షలు చేయించు కోవాలని తెలిపారు. వైద్య శిబిరంలో సుమారుగా 350 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. సాధారణ, ఎముకలు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నరేష్, గంగాధర్, పీఆర్‌వో క్రిష్ణకిరణ్ అసిస్టెంట్ మేనేజర్లు శ్రీధర్, వెంకటరమణ ఉన్నారు.

వ్యాధుల కాలం.. జర భద్రం

● వర్షకాలంలో పొంచివున్న వ్యాధులు
● వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలంటున్న వైద్యులు

చేవెళ్ల రూరల్ : వర్షకాలంలో వ్యాధులు ముప్పు పొంచి ఉందని ప్రజలు నివాసా ప్రాంతాల చుట్టూనీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. దోమల వ్యాప్తి వల్ల ప్రధానంగా విషజ్వరాలు వ్యాప్తిస్తాయని చేవెళ్ల మండల ఆలూర్ ప్రాథమిక వైద్యులు మోహన్ తెలిపారు. ప్రధానంగా బోధకాలు, కొన్ని పరాన జీవుల వల్ల వస్తుంది. ఫైలేరియా ఒకరి నుంచి అర్ధరాత్రి సేకరించిన రక్త నమూనాలను పరీక్షించడం ద్వారా భోధకాలును గుర్తించవచ్చని పేర్కొంటున్నారు. రోగులు క్రమం తప్పకుండా 14 రోజుల పాటు డీఈసీ మాత్రలు వేసుకోవాలి. ఇక డైంగీ జ్వరం వైరస్ వల్ల కలిగే వ్యాధి, ఇది హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం,ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి, శరీరంపై పొక్కులు, దద్దుర్లు, వాంతులు వచ్చి ఒక్కోసారి ప్రాణాంతకం కావచ్చు. వైరస్ వల్ల వచ్చే వ్యాధులకు కచ్చితమైన చికిత్స అందించాలి. అలాగే చికెన్ గున్యా, కూడా వైరస్ వల్ల కలిగే వ్యాధి, అకస్మాతుగా జ్వరం వచ్చి తలనొప్పి, ఒళ్ల నొప్పులు, వాంతులు, జ్వరంతో పాటు చేతులు కాళ్లు, కీల్‌వాపు ఉంటుంది. ఇది ఆడ ఏడీస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది. రక్త పరీక్షల ద్వారా గుర్తించేవచ్చు. ఇక ఆడ క్యూలెస్ దోమ వల్ల వ్యాప్తించే వచ్చు ఇక ఆడ క్యూలెస్ దోమ వల్ల వ్యాపించే మెదడు వాపు 2నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు వస్తుంది. మలేరియా చలితో కూడిన జ్వరం, రోజు విడిచి రోజు రావడం జరుగుతుంది. ఈ వ్యాధిని రక్తపరీక్షల ఆధారంగా గుర్తించవచ్చు. మందులతో నయం చేసుకోవచ్చు.


చేవెళ్లలో రోడ్ల పక్కన పారబోసిన చెత్తచెదారం

నివారణ చర్యలు

● దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
● దోమ తెరలను వాడడం, ఇంటికి కిటికీలు, తలుపులకు జాలీలు బిగించుకోవాలి.
● నీటి తట్టెలను వారనికో సారి, ఖాళీ చేసి మళ్లీ కొత్త నీటిని నింపుకోవాలి.
● పరిసరాల్లో నీరు నిలిచిన ప్పుడు దోమలు వృద్ధి చెందకుండా టెమిఫాస్ స్ప్రే చేసుకోవాలి.
● ఇళ్లలోని గోడలపై డీడీటీ, మలాథియన్, సింత టిక్, పైరేంత్రియం వంటి దోమనివారణ మందులను ఎదో ఒకటి స్ప్రే చేసుకోవాలి.
● ఇళ్లలో, వీధుల్లో పైరేంధ్రియం ఫాగింగ్ చేయాలి.
● పందులను ఊరికి దూరంగా ఉంచాలి.
● వారానికోసారి డ్రై డే పాటించాలి.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

● టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చేవెళ్ల రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపన్నగారి మాణిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదిని పెన్షన్ విద్రోహ దినంగా పరిగణించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. సీపీఎస్ విధానం నుపూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సెప్టెంబర్ 1న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని చెప్పారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు జీవన భద్రతను లేకుండా పోయిందని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం సీపిఎస్ ఉద్యోగులను చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి. రవీందర్ గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి. ఆక్బర్, కిరణ్ మహేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు లాలయ్య, ప్రవీణ్, యాదగిరి, చంద్రశేఖర్, గుణవంతు, బుగ్గరాములు తదితరులు ఉన్నారు.

'కొత్త ఆలోచనతో ముందుకు సాగాలి'



కార్యక్రమంలో పాల్గొన్న రామారావు, క్రిష్ణారెడ్డి

మొయినాబాద్: ప్రతి ఎంబీఏ విద్యార్థులు కొత్త ఆలోచనతో ముందుకు ముందుకు సాగాలని ఢిల్లీ లింగయ్యాస్ యూనివర్సిటీ ఆచార్యులు రామారావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిది లోని అరిస్టాటిల్ పీజీ కళాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్ర నిర్వహించారు. కళాలలో చేరిన నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ నూతన ఆలోచనలతో పారిశ్రామికతను పోత్సహిస్తూ పరిశ్రమలు స్థాపించాలని తెలిపారు. కళాశాల ఛైర్మన్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని సవతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ శేఖర్ పాల్గొన్నారు.

మట్టివినాయకులనే ప్రతిష్ఠించుకోవాలి

● పర్యవరాణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు
● ఉచితంగా వెయ్యి మట్టివినాయకుల పంపిణీ

చేవెళ్ల రూరల్ : మట్టివినాయకులను ప్రతిష్ఠించుకోవాలని పర్యవరాణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిచైతన్య, సత్యసాయి పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల మండలంలో ఉచితంగా ఈఏడాది ఒక వేయ్యి మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ ప్రభాకర్, నర్సిహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.


విద్యార్థులకు మట్టివినాయకులను అందిస్తున్న రామకృష్ణారావు

● ప్రతిష్ఠాపనకు అనుమతి తీసుకోవాలి

శంకర్‌పల్లి: గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చేవెళ్ల సీఐ గురవయ్య తెలిపారు. శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో బు ధవారం గణేష్ మండపాల నిర్వాహకులు, సర్పచులు, నాయకులు, వ్యాపారస్తులు తదితరులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహాల మండపాలను ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా రహదారిలో నిర్మించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతికుమార్, మండల టీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, వాసుదేవ్, సర్పచులు శ్రీధర్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, ఎంపీటీసీలు అశోక్‌కుమార్, యాదిరెడ్డి, సొసైటీ డైరక్టర్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ ఖదీర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎజాస్ ఉన్నారు.


శంకర్‌పల్లిలో మాట్లాడుతున్న సీఐ గురవయ్య

● శాంతియుతంగా జరుపుకోవాలి

షాబాద్ : గణేష్ ఉత్సవాలను, బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని షాబాద్ ఎస్సై రవికుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో అన్ని పార్టీల నాయకులు, అధికారులతో పీస్‌కమీటీ షాబాద్ ఎస్సై రవికుమార్ అధ్యక్షతన సమావేశం గణేష్ ఉత్సవాలను, బక్రీద్ పండుగలను పురస్క రించుకొని షాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించడాకి ఉత్సవ కమిటీలు, స్థానికులు పోలీసులకు సహకరించాలన్నారు. ప్రస్తుతం షాబాద్ పోలీస్ స్టేషన్ సైబారాబాద్ కమిషనర్ పరిధిలో ఉండడంతో వినయక మండపాలకు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ వెంకట్‌యాదవ్, ఎంపీటీసీ సత్యనారాయణ తహసీల్దార్ అజీజ్, వివిధ పార్టీల నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు ఉన్నారు.


షాబాద్‌లో మాట్లాడుతున్న సీఐ గురువయ్యాగౌడ్

'ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి'

శంకర్‌పల్లి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని మోకిల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునందన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మోకిల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలోనే మెరుగైన సౌకర్యాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్టెడ్ ఖాదర్‌పాష, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రాజు, ప్రవీణ్, సదాలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, శ్వేత, మంజుల, సునీత ఎస్‌ఎమ్‌సీ ఛైర్మన్ లక్ష్మి తదితరులు ఉన్నారు.


విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

రైతు పంచాయతీ సభ పోస్టర్ విడుదల

శంకర్‌పల్లి: రైతు పంచాయతీ సభను విజయవంతం చేయాలని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శంకర్‌పల్లిలోని అతిథిగృహంలో బుధవారం రైతు పంచాయతీ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన తుక్కుగూడలో రైతు పంచాయతీ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, వెంకటరెడ్డి, జంగారెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, గోవర్దన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జి.చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఎస్‌ఐ శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్, లక్ష్మయ్య, నాయకులు కడారి రామకృష్ణ, భాస్కర్ రెడ్డి, రాజేందర్ గౌడ్, మహేశ్ పాల్గొన్నారు. - (కడ్తాల్)



మట్టి గణపతులకే జై..

- గణేశుడు... పర్యావరణ హితుడు
- రసాయన రంగులతో అనర్థాలు
- మట్టి గణపతి ప్రతిమలు పర్యావరణానికి హాని చేకూర్చవు



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో వినాయకులు



బంక మట్టితో తయారైనవి

ఆమనగల్లు : ఊరు.. వాడా గణేష్ నవరాత్రోత్సవాల సందడి ప్రారంభమైంది. శుక్రవారం నుంచి మొదలయ్యే వినాయక ఉత్సవాలకు ఉత్సవ కమిటీలు సిద్ధమయ్యాయి. గణేష్ ఉత్సవాలను ప్రతియేటా ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తారు. మండపాల మొదలు అలంకరణ, వైవిద్య విగ్రహాల వరకు నిర్వాహకులు ఒకరికి తీసిపోని విధంగా మరొకరు పోటీపడుతుంటారు. చవితి ఉత్సవాలకు ప్రజలు కూడా సంసిద్ధులయ్యారు. వినాయక విగ్రహాల ప్రతిమల, పూజాసామాగ్రి వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అశేష భక్తజనం చేత విశేష పూజలందుకోనున్న లంబోదరుడి విగ్రహాలు ఆధునిక హంగులు, ఆకర్షణీయమైన రంగులతో రూపుదిద్దుకుంటున్నాయి. ఇవి పర్యావరణ కాలుష్యానికి మరింత ఊతమిస్తాయి. మట్టి గణపతులే మేలని, మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి, పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, పలువురు పర్యావరణ హితులు సమావేశాలు, సదస్సులు నిర్వహించి ప్రచారం చేస్తున్నా పెద్దగా మార్పు కనబడడం లేదు. ఎక్కడో ఓచోట మాత్రమే మట్టి గణపతుల విగ్రహాలు కన్పిస్తున్నాయి. ప్రజల్లో అవగాహనలోపంతో నూటికి 90 శాతం విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో రూపొందించినవే కనబడుతున్నాయి. ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం వుంది. ఈ విధానానికి స్వస్తి పలికి మట్టి వినాయకులతో కొత్త ఒరవడి తీసుకురావాల్సిన అవసరం వుందని పేర్కొంటున్నారు.

సహజ సిద్ధంగా వుండాలి..



పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. ఆధునికత, నాగరికత పేరిట మానవాళి సృష్టించిన వస్తువులే చివరకు సమాజానికి ముప్పుతెచ్చే విగా మారుతు న్నాయి. ప్రకృతిసిద్ద మట్టితో తయారుచేసిన ప్రతిమలను రూపొందించి పూజించాలి. ఉచిత మట్టి విగ్రహాల పంపిణీకి సంస్థలు, దాతలు ముందుకు రావాలి.

- దొంతు విజయలక్ష్మి, ఆమనగల్లు

ఆకర్షణకు పోతే అసలుకే ముప్పు



ఆకర్షణ పేరుతో రసాయన రంగులతో రూపు దిద్దుకున్న వినాయక విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా ముప్పు వాటిల్లే ప్రమాదం వుంది. ఇటు భూమి, అటు నీరు కలుషితమై పర్యావరణం దెబ్బతింటుంది. ఇంటింటా మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమవంతు తోడ్పడాలి.

- డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆమనగల్లు

అవగాహన కల్పించాలి



మట్టి వినాయక ప్రతిమల వినియోగంపై ప్రజలకు ప్రభుత్వపరంగా అవగాహన కల్పించాలి. మట్టి విగ్రహాలు వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడినవారమవుతామన్న భావన అందరిలో కలిగించాలి. భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించేందుకు ఎవరికి వారు బాధ్యతగా మెలగాలి.

-కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయుడు

'ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి'



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

కడ్తాల్: విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఆర్యవైశ్యులు మరింతగా రాణించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గుప్త అన్నారు. కడ్తాల మండల కేంద్రంలోని ఎమ్‌బిఏ గార్డెన్‌లో బుధవారం ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశానికి లక్ష్మినారాయణ, చింతల రవికుమార్, ఆమనగల్లు జడ్పీటీసీ కండె హరిప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు యాదయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కడ్తాల మండల నూతన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా గంప వెంకటేశ్ గుప్త, గౌరవాధ్యక్షులుగా శ్రీనివాస్‌గుప్త, ఉపాధ్యక్షులుగా రాముగుప్త, వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా అమరేశ్, కోశాధికారిగా కరుణాకర్, సంయుక్త కార్యదర్శిగా అర్థం భాస్కర్ గుప్త, వెంకటయ్య, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా గుద్దేటి సత్యనారాయణ, వాస్‌దేవ్, లక్ష్మణ్, ప్రకాశ్, రాములు, పుల్లయ్య, మోహన్, యాదయ్య లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర, జిల్లా నాయకులు సన్మానించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొండా మల్లికార్జున్, గణేశ్ గుప్త తదితరులు పాల్గొన్నారు. యువజన సంఘం ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా గుద్దేటి సాయి, కోశాధికారిగా వరుణ్, అర్థం శ్రీను, సభ్యులుగా సాయికిరణ్, గంప ప్రవీణ్, జగన్, సాయి, విజయ్, శరత్, భరత్‌లు ఎన్నికయ్యారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్‌ఐ



గిరీశ్ కుమార్

మాడ్గుల : వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని మాడ్గుల ఎస్‌ఐ గిరీశ్ కుమార్ కోరారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఉత్సవ కమిటీలపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఖాళీ ప్రదేశాలలో విగ్రహాలను ప్రతిష్ఠించాలని, సంబందిత భూ యజమానుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. మండపాలను నిర్మించేందుకు నాణ్యమైన సామాగ్రిని వాడాలని, విద్యుత్ సరఫరాకు నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించాలని, విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకే కార్యక్రమాలు నిర్వహించి రాత్రి వేళల్లో మండపాలను నిఘా ఏర్పాటు చేసుకోవా లన్నారు. మండపాల వద్ద బాక్స్, స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు నిర్వాహకులదే బాధ్యత అని తెలిపారు.

'మండపాలకు అనుమతి తప్పనిసరి'

కడ్తాల్ : వినాయక మండపాలకు పోలీస్‌శాఖ నుంచి తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని కడ్తాల ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవా లని సూచించారు. ఉత్సవ కమిటీలు, స్థానిక నాయకులు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు వినాయక మండపాల ఏర్పాటు గురించి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించు కోవాల న్నారు. డిజేలకు అనుమతి లేదని ఎవరైనా ఏర్పాటు చేస్తే చర్యలుంటా యని హెచ్చరించారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం

మాడ్గుల : మండలంలో ప్రతి ఇంట మరుగుదొడ్డి నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఓ పారుఖ్‌హుస్సెన్ ఈజీఎస్ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. హరితహారం, మరుగుదొడ్ల నిర్మాణంపై ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వ హించారు. గ్రామాలలో మొక్కలు నాటాలని, మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టాలని వారికి సూచించారు. ఏపీవో నర్సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి

ఆమనగల్లు : పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని తిరిగి ధశల వారిగా చెల్లించాలని ఎంపీడీవో వెంకట్రాములు కోరారు.

మంత్రి జూపల్లి మెప్పు కోసమే రైతాంగ ప్రయోజనాల తాకట్టు

ఎమ్మెల్సీపై కాంగ్రెస్ నాయకుల ధ్వజం



మాట్లాడుతున్న భగవాన్‌రెడ్డి

తలకొండపల్లి : కల్వకుర్తికి న్యాయంగా దక్కాల్సిన నీటిని ఇతర ప్రాంతాలకు తరలించుకుపోతున్నా నోరు మెదపని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి న్యాయంగా దక్కాల్సిన నీటి కోసం ప్రభుత్వంపై పోరాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిపై విమర్శలు చేయడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండల కాంగ్రెస్ అద్యక్షుడు భగవాన్‌రెడ్డి అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మెప్పుకోసం, టీఆర్ఎస్ పార్టీలో ఉనికి కోసం ఆరాటపడుతూ కల్వకుర్తి రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టిన ఎమ్మెల్సీ చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని అన్నారు. తలకొండపల్లిలో బుధవారం భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోత ఆయకట్టును పెంచి పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న వంశీచంద్‌రెడ్డిపై విమర్శలు వీడకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, రాములు, పుష్పత్‌రెడ్డి, అజీమ్, శేఖర్, రవీందర్, విష్ణు, మల్లేశ్, నర్సింహ పాల్గొన్నారు.

'లక్ష్మయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం'



ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి, షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన పట్టణానికి చెందిన పొలిశెట్టి లక్ష్మయ్య కుటుంబాన్ని ఆర్యవైశ్య సంఘం తరపున అన్ని విదాల అదుకుంటామని ఆర్యవైశ్య మహ సభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ,వాసవి క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జూలూరి రమేశ్‌బాబులు అన్నారు. దగ్ధమైన లక్ష్మయ్య ఇంటిని బుధవారం జడ్పిటిసి కండె హరిప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు యాదయ్య, తదితరులు సందర్శించారు. - (ఆమనగల్లు)

'రాజ్యాధికారంతోనే బహుజనులకు విముక్తి'

ఆమనగల్లు : రాజ్యాధికారంతోనే బహుజనుల కష్టాలకు విముక్తి లభిస్తుందని బహుజన సంఘాల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు వర్కాల శేఖర్, తాలుకా ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌లు అన్నారు. ప్రొఫెసర్, బహుజన మేధావి డాక్టర్ కదిరె కృష్ణ రూపొందించిన బహుజన పుస్తకావిష్కరణ సభకు సంబంధించి రూపొందించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. 25న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే పుస్తకావిష్కరణ సభ సన్నహాక సమావేశం నిర్వహించారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

164 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ వెంకటస్వామి

ఆమనగల్లు : పట్టణం లోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయం, సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు బుధవారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్య సహాయకుడు వీరమళ్ల వెంకటస్వామి ఆద్వర్యంలో కస్తూర్బా స్కూల్లో 164 మందికి పరీక్షలు నిర్వహించి 43 మంది విద్యార్థినిలకు కంటి అద్దాలు అవసరమని, గురుకుల పాఠశాలలో 440 మంది విద్యార్థినిలకు పరీక్షలు నిర్వహించి 40 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. మరణానంతరం నేత్రదానం చేస్తామని విద్యార్థినిలచే ప్రతిజ్ఞ చేయించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యనారాయణ, పిఆర్‌ఓ పాష, కోశాదికారి మదుసూధన్‌రెడ్డి, కార్యదర్శి మోహన్‌రెడ్డి, సభ్యులు కొండల్‌రెడ్డి, టి.రాంరెడ్డి, సూర్యప్రకాశ్, ప్రిన్సిపాల్స్ అలివేలు, వినతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీని విమర్శించే స్థాయి జైపాల్‌నాయక్‌కు లేదు'

కడ్తాల్ : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిని విమర్శించే స్థాయి మాడ్గుల ఎంపిపి జైపాల్‌నాయక్‌కు లేదని టిఆర్ఎస్ కడ్తాల మండల నాయకుడు గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు. అదికారులను బెదిరించి కమీషన్లు పొందే జైపాల్‌నాయక్ స్థాయికి మించి విమర్శలు చేయం సరైంది కాదన్నారు. బుధవారం కడ్తాలలో భాస్కర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్సీని కమీషన్లుతీసుకుని పనులు ఇస్తున్నాడని ఆరోపించడం ఎంత వరకు సమంజసమని నిరూపించకపోతే పదవి రాజీనామ చేస్తావా అని ప్రశ్నించారు. మాడ్గుల మండల ప్రజలకు నీవేమి చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు.

బీసీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి : ఎస్‌ఎఫ్‌ఐ

ఇబ్రహీంపట్నం: కొత్తగా ఏర్పాటు చేసిన బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని టీవీఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిట్టుజగదీశ్వర్ డిమాండ్ చేశారు. బుధవారం శేరిగూడలోని మహాత్మా జ్యోతీరావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను టీవీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. బాలికలకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని వీటిని వెంటనే నిర్మించి ఇవ్వాలని అన్నారు. వీరి వెంట ఉప్పరిగూడ సొసైటీ డైరక్టర్ కాయితి దర్శన్‌రెడ్డి, టీవీఎస్‌ఎఫ్ నాయకులు ఎం.విజయేందర్‌రెడ్డి, శ్రీశైలం, మహేష్‌చారి, శివయాదవ్, అనిల్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డిలున్నారు.

నవరాత్రోత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశం ముందుగానే పోలీసులకు తెలపాలి
డీజే వాడితే చర్యలు
యాచారం సీఐ చంద్రకుమార్

యాచారం : నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని, మండపాల వద్ద కాని విగ్రహ నిమజ్జనం సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లో డీజే వాడరాదని యాచారం సీఐ కె.చంద్రకుమార్ తెలిపారు. బుధవారం యాచారంలోని సాయిశరణం గార్డెన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతరులకు ఇబ్బంది కల్గించకుండా మండపాలు ఏర్పాటు చేయాలన్నారు. మండపాలలో మద్యం తాగి నృత్యాలు చేయరాదని, భజనలు చేస్తే మంచిదికాదన్నారు. ప్రతి రోజు రాత్రి పదిగంటలకే భజనలు ఆపాలన్నారు. ఊరేగింపు సమయంలో బాణసంచ కాల్చరాదన్నారు. అక్రమంగా విద్యుత్ వాడితే తగు చర్యలుంటాయన్నారు. మండపాలు ఏర్పాటు చేసే చోట స్థానికంగా ఉండే వారి అనుమతి విధిగా తీసుకోవాలన్నారు. మండపానికి ఎవరి ఇంటి నుంచి విద్యుత్ వాడుతున్నారో తెలపాలన్నారు. విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేస్తారో, మండపం వెంట ఎంతమంది వెళుతున్నారు. వారందరి పేర్లను ఖచ్చితంగా తెలపాలని నిర్వాహకులను ఆదేశించారు. సమావేశంలో ఎస్సై వెంకటయ్య, టీడీపీ నాయకుడు వరికుప్పల తిరుమలేష్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు మారోజు శ్రీనివాస్‌చారి, బీజేపీ నాయకుడు గణేష్, ముస్లిం నాయకుడు సాబేర్, అఫ్సర్ తదితరులున్నారు.

'శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి'

మంచాల : గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని మంచాల సీఐ రాజాగంగారాం విజ్ఞప్తి చేశారు. వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం మంచాల పోలీస్ స్టేషన్‌లో హిందూముస్లిం సోదరులు, యువజనసంఘాలు, ప్రజాప్రతినిధులకు శాంతిసమావేశం నిర్వహించి ఉత్సవాల నిర్వహణపై అవగాహన కల్పించారు. వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్ల కోసం ఎవరైనా స్వచ్ఛందంగా ఇచ్చే విరాళాలు సేకరించాలి. నిర్బంధ వసూళ్లు చేయరాదు. ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్సైలు రాంబాబు, కోటయ్య, కోఆప్షన్‌సభ్యుడు ఎండీ. సలాం, సర్పంచులు జిలమోని సత్తయ్య, పుడుతప్రమీళ, గోసుల అయిలమ్మ, నాయకులు గోరేటిరేష్‌గౌడ్, గుడ్డి మల్ల చంద్రయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో శాంతి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ మల్లారెడ్డి

'రోడ్ల మధ్యలో మండపాలు వద్దు'

ఇబ్రహీంపట్నం: గణేష్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండపాలను రోడ్ల మధ్యలో పెట్టి ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ ఎస్.మల్లారెడ్డి చెప్పారు. బుధవారం ఇక్కడ వైష్ణవీ గార్డెన్స్‌లో జరిగిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాలకు పోలీస్ శాఖచే అనుమతి తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సౌకర్యంకోసం విద్యుత్ శాఖచే అనుమతి పొందాలని అన్నారు. డీజేలు వాడవద్దని పూజా సమయంలోనే బాక్సులు వాడాలని అన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. సెప్టెంబర్ రెండున బక్రీద్ ఉన్నందున ప్రార్థనల సమయంలో మైకులు పెట్టవద్దని చెప్పారు. మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఎవరి ఇష్టానుసారంగా వారు నిమజ్జనం చేయవద్దని అన్ని విగ్రహాలు ఒకేరోజు నిమజ్జనం జరిపేట్లు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో సీఐ వాసం స్వామి, ఎస్సైలు గోపాల్, శంకర్ కుమార్, టీడీపీ నాయకులు ఎండీ మోయిజ్‌పాషా, బీజేపీ నాయకులు జక్క రవీందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు ఖాజాబాయి, ఎండీ ముజఫర్, యువత నాయకులు జెర్కోని రాజుతోపాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.


యాచారంలో శాంతిసంఘం సూచించిన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పోలీసులు, శాంతిసంఘ సభ్యులు



విశ్వబ్రాహ్మణసంఘ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసచారి

'విశ్వబ్రాహ్మణసంఘ సమస్యలు పరిష్కరించండి'

యాచారం : విశ్వబ్రాహ్మణ సంఘ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం మండల కమిటీ నాయకుడు మారోజు శ్రీనివాస్ చారి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం యాచారంలో ఆ సంఘ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. టింబర్‌డిపోలపై అటవీశాఖ అధికారుల దాడులు ఆపాలని కోరారు. తమ వృత్తికి ఆదరణ కరువైందని ఆవేదన చెందారు. సమావేశంలో యాచారం, తక్కళ్లపల్లి గ్రామాల సర్పంచులు మారోజు కళమ్మ, భవాని, నరేందర్‌చారి, శ్రీశైలంచారిలున్నారు. అనంతరం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీకి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మారోజు శ్రీనివాస్‌చారి, వైస్ చైర్మన్ మారోజు వెంకటేష్‌చారి, కన్వీనర్‌గా సంతోష్‌చారి, ప్రధాన కార్యదర్శులుగా కె.భూషణాచారి, నర్సింహాచారి, కార్యదర్శి కుమార్‌చారి, సలహాదారు భూషణాచారి ఎంపికయ్యారు.

'నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ'

ఇబ్రహీంపట్నం: హెచ్‌ఎండీఏ సహకారంతో గురువారం ఇబ్రహీంపట్నంలో మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ అంబేద్కర్ చౌరస్తాలో ఉదయం 9 గంటలకు ఈ విగ్రహాల పంపిణీ ఉంటుందని భక్తులు తీసుకెళ్లాలని ఆయన చెప్పారు.

రోడ్డును ఆక్రమించిన దుకాణదారులు

తొలగించిన పోలీసులు

యాచారం : రోడ్డును ఆక్రమించిన దుకాణాలను పోలీసులు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా బుధవారం ఆక్రమణలు తొలగించారు. రంగా రెడ్డి-నల్లగొండ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన మాల్‌లో మర్రిగూడ వెళ్లే దారిలో ఇరువైపుల దుకాణాదారులు రేకులు, ఇతర పరికరాలు వాడి రోడ్డునంతా ఆక్రమించారు. అంతేగాక రోడ్డుపై చిరువ్యాపారులు వ్యాపారం చేస్తుండడంతో తరచూ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది. రోడ్డుకు దూరంగా వ్యాపారాలు చేసుకోవాలని, దుకాణాదారులు రోడ్డు వరకు వేసిన రేకులు, ఇతర పరికరాలు తక్షణమే తొలగించాలని పలుమార్లు దుకాణాదారులకు సూచించినా వినిపించుకోలేదు. దీంతో బుధవారం సీఐ చంద్రకుమార్ వాటన్నింటిని తొలగించారు. కాగా సీఐ తీసుకున్న నిర్ణయం కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడం లేదని పలువురు వాహన చోదకులు, స్థానికులు సీఐ తీరును ప్రశంసించారు.



దుకాణాల ముందు వేసిన పరికరాలు తొలగిస్తున్న పోలీసులు

రైతుకుటుంబాన్ని ఆదుకోవాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొత్త అశోక్‌గౌడ్


ధర్మానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొత్త అశోక్‌గౌడ్ తదితరులు

మంచాల : మంచాల మండల పరిధి లోయపల్లిలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన రైతుకుటుంబాన్ని ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొత్త అశోక్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైస్ఎంపీపీ దన్నెబాషయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మాదగోని రాజుతో కలిసి బుధవారం లోయపల్లిలో ధర్మానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ట్రాన్స్‌కో నిర్లక్ష్యంతోనే అన్నదాతల విద్యుత్ మరణాలు సంభవిస్తున్నాయని దుయ్యబట్టారు. గ్రామాలు, వ్యవసాయ పొలాల్లో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయని చెప్పారు. సకాలంలో ట్రాన్స్‌కో సిబ్బంది స్పందించకపోవడంతో రైతులు తామే మరమ్మతులకు పూనుకుని మృత్యువాత పడుతున్నారని దుయ్యబట్టారు. ఘటనకు నైతిక బాధ్యత వహించి బాధిత కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అంతేగాకుండా రైతుకుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ట్రాన్స్‌కో సంస్థను డిమాండ్ చేశారు. లేదంటే బాధిత కుటుంబంతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండల్, జానయ్య,వ వెంకటేష్, మారయ్య తదితరులున్నారు. కాగా, లోయపల్లిలో వ్యవసాయ పొలం వద్ద విద్యుత్‌షాక్‌తో దుర్మరణం చెందిన రైతుకుటుంబానికి అండగా ఉంటామని మంచాల జడ్పీటీసీ సభ్యుడు భూపతిగళ్ల మహిపాల్ పేర్కొన్నారు. సర్పంచ్ జిలమోనిసత్తయ్యతో కలిసి బుధవారం లోయపల్లిలో ధర్మానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

నల్లకంచెలో కంటి ఉచిత పరీక్షలు

ఇబ్రహీంపట్నం: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నంల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నల్లకంచె బాలికల గురుకుల పాఠశాల, కేజీబీవీలో బుధవారం కంటి పరీక్షలుచేసి 101 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భీమానాయక్ మాట్లాడుతూ కంటి జబ్బుల పట్ల విద్యార్థులు జాగరూకతతో ఉండాలని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే కంటి వైద్యులచే పరీక్షలు చేయించుకొని సలహాలు, మందులు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డా.శివశంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ వి.జయంతి, లయన్స్ క్లబ్ జిల్లా వైద్య శిబిరాల కార్యదర్శి కె.వి.రమేష్‌రాజు, ఇబ్రహీంపట్నం క్లబ్ అధ్యక్షుడు పి.జగదీశ్వర్, కార్యదర్శి పి.బీంరావు, కోశాధికారి జిట్టెమాదవరెడ్డి, నెల్లి అశోక్‌కుమార్, పి.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న బికుమాండ్ల యాదయ్య, జడ్పీటీసీ కండె హరిప్రసాద్ తదితరులు

పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

ఆమనగల్లు : హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కులవృత్తులకు చేయూతనందిస్తున్న మాదిరిగా ప్రభుత్వం పేద ఆర్య వైశ్యులకు చేయూతనందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని బుధవారం లక్ష్మీనారాయణ సందర్శించారు. ఆలయంలో వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బికుమాండ్ల యాదయ్య, జడ్పీటీసీ కండె హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర మహాసభ నేతలకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్థానిక ఆర్యవైశ్యుల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు తగిన అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలలో పేద ఆర్యవైశ్యులకు పెద్ద పీట వేయాలని కోరారు. కళ్యాణ లక్ష్మీ ఆర్యవైశ్యులకూ వర్తింపజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ రాష్ట్ర నాయకులు శ్యామ్, గణేశ్, లక్ష్మయ్య, వాసవీ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేశ్ బాబు, స్థానిక నాయకులు నటరాజ్ యాదయ్య, పాపిశెట్టి రాము, జూలూరి రవీంద్రానంద్, మేడిశెట్టి శ్రీధర్, కండె కళావతి, వీరబొమ్మ రామ్మోహన్, డాక్టర్ బికుమాండ్ల వాసు, కొరివి వెంకటయ్య, కండె సత్యానారాయణ, బికుమాండ్ల నర్సింహ, విడియాల రవి, కండె రాముడు, అర్థం లక్ష్మయ్య, మంచని రాజు, బికుమాండ్ల కృష్ణయ్య, దొంతు సత్యనారాయణ, బొజ్జ నర్సింహ, కండె సాయి, సామల రవి, జూలూరి సత్యనారాయణ, సుందూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభలను అవమానిస్తున్న మోదీ

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కా రాములు

హయత్‌నగర్ : ఆర్డినెన్స్‌తో చట్ట సవరణలు చేసి, చట్టసభలను ప్రధాని నరేంద్రమోదీ అవమానపరుస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కా రాములు అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్‌లోని సామ శ్రీనివాస్‌రెడ్డి గార్డెన్ లో సీపీఎం రంగారెడ్డి జిల్లా శాఖ కార్యదర్శుల సమావేశం జిల్లా కోర్ కమిటీ సభ్యుడు పి.యాదయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన చుక్కా రాములు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు పూర్తవుతున్నా ధరలు తగ్గలేదన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం హామీ హామీగానే మిలిగిపోయిందని చెప్పారు. చట్టాలను అగౌరపరిచేలా వ్యవహరించడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. గోరక్షణ పేరుతో దళితులపైన, మైనారిటీలపైనా దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని తెలిపారు. ధర్నాలు చేయకుండా ధర్నా చౌక్‌ను ఎత్తివేశారనీ, ఇది కేసీఆర్ నిరంకుశ వైఖరికి నిదర్శమని విమర్శించారు. సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల భూ కుంభకోణాలు పెరిగిపోతున్నాయన్నారు. మియాపూర్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం, శంషాబాద్ మండలాలలో వేలాది ఎకరాలు కబ్జాల పాలయ్యాయన్నారు. సెప్టెంబర్ 10న కందుకూర్‌లో భూసదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఈ.నర్సింహ, తుర్కయంజాల్ జోన్ పార్టీ బాధ్యుడు కిషన్, అరుణ్ కుమార్, శ్యామ్యూల్, మధుసూదన్‌రెడ్డి, రాంచందర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చుక్కా రాములు

ఆ పనులు మాకొద్దు

- ఉపాధి హామీ పనులపై కాంట్రాక్టర్లు అనాసక్తి
- మరింత భారమైన ఇసుక, సిమెంట్ ధరలు
- ఇనుము, సిమెంట్‌కు జీఎస్టీ పోటు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ నిర్మాణ పనులను దక్కించుకునేందుకు ఆరాటపడే కాంట్రాక్టర్లు ఉపాధి హామీ పనులంటేనే మాకొద్దు బాబోయ్ అని భయపడి పారిపోతున్నారు. లాభం ఏమో కానీ ఖర్చుపెట్టిన డబ్బు చేతికి అందే అవకాశం లేకపోవడంతో ఉపాధి పనులపై ఆసక్తి చూపడం లేదు. దీంతో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే నిర్మాణ పనులపై తీవ్ర ప్రభావం పడుతోంది. కొత్త పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఈ పనులు తమకు అసలు గిట్టుబాటు కావడం లేదని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు కేంద్రం జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో కేవలం కూలీలకు ఉపాధి కల్పించే వ్యవసాయ పనులు చేపట్టేవారు. అయితే కొన్ని ప్రాంతాల్లో కరువు పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వివిధ పథకాల కింద చేపట్టే నిర్మాణ పనులకూ ఈ పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, స్కూళ్లు, అంగన్‌వాడీ, సామూహిక భవనాల నిర్మాణాలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు ఈ పథకం పరిధిలోకి తెచ్చారు. కేంద్రం కేటాయించే పనులకు మ్యాచింగ్ గ్రాంటు ఉంటే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఎన్ని పనులైనా చేసుకునే వెసులుబాటు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాతీయ ఉపాధి హామీ పనులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే జరగాలి. కాంట్రాక్టర్లను ఎంపికచేసి పంచాయతీ తీర్మానాలు ఆధారంగా పనులు కేటాయిస్తారు. లోపాయికారీగా వీటికి సర్పంచ్‌లు కమీషన్లు కూడా పుచ్చుకుంటారు. కమీషన్లతో పాటు పెరిగిన నిర్మాణ వ్యయం భరించలేక కాంట్రాక్టర్లు ఈ పనుల జోలికి రావడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాతీయ ఉపాధి హామీ పనులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే జరగాలి. కాంట్రాక్టర్లను ఎంపిక చేసి పంచాయతీ తీర్మానాలు ఆధారంగా పనులు కేటాయిస్తారు. లోపాయికారీగా వీటికి సర్పంచ్‌లు కమీషన్లు పుచ్చుకుంటారు. కమీషన్లతో పాటు పెరిగిన నిర్మాణ వ్యయం భరించలేక కాంట్రాక్టర్లు చేతులెత్తేస్తున్నారు. ఈ పథకం కింద జిల్లాలో ప్రతి ఏటా వందల కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో ఈ ఏడాది రూ. 40 కోట్లతో పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు చేపడుతున్నారు. దాదాపు ఇంతే సమానంగా భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. కానీ ఈ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు పలుచోట్ల ముందుకు రావడం లేదు. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి. జిల్లాలో ఇసుక కొరత అధికంగా ఉంది. ఇసుక ఎక్కడా దొరకడం లేదు. అధిక రేటు చెల్లించి ఇతర ప్రాంతాలనుంచి కొనుగోలు చేయాల్సి వస్తుంది. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఇసుకకు టన్నుకు రూ. 1000 నుంచి రూ. 1200 వరకే ధర చెల్లిస్తుంది. కానీ ఈ ధరకు ఎక్కడా ఇసుక దొరకడం లేదు. టన్నుకు ఇసును రూ. 1500లకుపైగా చెల్లించి కొనుగోలు చేస్తున్నామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. లక్ష రూపాయల ఉపాధి పనులకు మూడువేల రూపాయలు అదనంగా ఖర్చు వస్తుందని చెబుతున్నారు. అలాగే సిమెంట్ విషయంలోనూ కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ బస్తాకు ప్రభుత్వం రూ. 230 చెల్లిస్తోంది. కానీ ఈ ధరకు సిమెంట్ ఎక్కడా దొరకడం లేదు. ప్రస్తుతం సిమెంట్ ధర రూ. 280లపైనే ఉంది. పెరిగిన ఇసుక, సిమెంట్ ధరలకు తోడుగా ఇపుడు జీఎస్టీ భారం కాంట్రాక్టర్లను వేధిస్తోంది. సిమెంట్, స్టీల్, ఇతర నిర్మాణ సామాగ్రి కొనుగోళ్లపై 18శాతం జీఎస్టీ భారం పడుతుందని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ప్రభుత్వ పనులకు జీఎస్టీ మినహాయించాలని వారు కోరుతున్నారు.

బిల్లుల చెల్లింపులో ఆలస్యం...

ఇదిలా ఉంటే ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా సక్రమంగా చెల్లించడం లేదు. గత మార్చి నెల నుంచి బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాభాలు లేకున్నా అనేకచోట్ల ఈ పనులు చేపట్టామనీ, కానీ వీటికీ బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈ కారణంగా అనేక చోట్ల పనులు ముందుకు సాగడం లేదు. కొందరైతే బాధలు పడలేక ఈ పనుల నుంచి ఎప్పుడు బయటపడదామా? అని ఎదురుచూస్తున్నారు. ఉపాధి పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు పని పూర్తిచేసినా బిల్లులు పూర్తిగా చెల్లించరు. సోషల్ అడిట్ పూర్తయితేనే బిల్లు మొత్తం చెల్లిస్తారు. సోషల్ ఆడిట్ పూర్తయ్యే వరకు అయిదు శాతం బిల్లులు చెల్లించకుండా ఆపుతారు. సోషల్ ఆడిట్ పూర్తయ్యేందుకు ఏడాదికిపైగా పడుతోంది. అప్పటివరకు కంట్రాక్టర్లు డబ్బు కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. సాధారణంగా పంచాయతీరాజ్ చేపట్టే పనులకు అంచనా విలువ లెక్కించి దాని మీద కాంట్రాక్టర్‌కు 12.5 శాతం లాభం ఉండేలా ఎస్టిమేట్ తయారుచేస్తారు. కానీ గ్రామీణాభివృద్ధి పనుల్లో లాభాలు లేకుండానే ఎస్టిమేట్లు తయారుచేయాలి. నిర్మాణ వ్యయం పెరగడంతోపాటు సర్పంచ్‌లకు కొంత కమీషన్ల రూపంలో చెల్లించుకోవాల్సి ఉండడంతో కాంట్రాక్టర్లకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు.

నూతన పెన్షన్ విధానంపై జిల్లాలో 28న ఆందోళన

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఏర్పాటు కావటం సంతోషకరమని జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, పరమేశ, వెంకట్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, బషీర్, అనీల్, శ్రీనివాస్, భాస్కర్, నరేందర్ అంజయ్య , వినోద్, సురేష్, అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 28న జాక్టో ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులంతా నిరసన తెలియజేయనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు సామూహికంగా సెలువు పెట్టి ధర్నాకు హాజరు కావాలని వారు కోరారు.

పంచాయతీల్లో.. లెక్క తప్పుతోంది...

- నిధుల ఖర్చుపై లెక్కచూపని సర్పంచ్‌లు ఉక్కుపాదం..
- బండ్లగూడ పంచాయతీలో రూ. కోటి దుర్వినియోగం
- అధికారుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

జిల్లాలో కొన్ని గ్రామ పంచాయతీలు అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారాయి. కొంత మంది సర్పంచ్‌లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. అడ్డగోలుగా బిల్లలు 'డ్రా' చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేస్తూ.. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. పంచాయతీ సభ్యులకు తెలియకుండానే నిధులు డ్రా చేసుకుంటున్నారు. ఒక పనికి తీర్మానం చేసి నాలుగైదు పనులు చేస్తున్నారు. రూ. లక్షకు పైబడిన పనులకు అడ్మినిస్ట్రేషన్ మంజూరు తీసుకోవాల్సి ఉండగా అందుకు బిన్నంగా వ్యవహరిస్తున్నారు. బోర్ మోటర్ల రిపేర్లు, నీటి సరఫరాకు సంబంధించిన ఎంబీలు లేకుండానే నిధులు 'డ్రా' చేసుకుంటున్నారు. దొంగ బిల్లులు పెడుతూ అవినీతికి పాల్పడుతున్నారు. ఒక మోటర్ కాలిపోతే నాలుగు కాలిపోయినట్లు, విద్యుత్ బిల్లులు, వీధిలైట్ల బిల్లుల 'డ్రా'కు సంబంధించి లెక్క పత్రం లేకుండా పోయిందనే విషయాన్ని అధికారులు గుర్తించారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరుగుతున్నట్లు అధికారుల విచారణలో ఒకొక్కక్కటిగా బయటపడుతున్నాయి. ఇప్పటికే నార్సింగి గ్రామ పంచాయతీలో జరిగిన రూ. 53 లక్షల అవినీతి భాగోతంపై సర్పంచ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. మిగతా సర్పంచ్‌లపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమైంది.

ఆగమనగల్లు పంచాయతీలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు లందాయి. అలాగే ముద్విన్ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయినట్లు కొంతమంది గ్రామస్థులు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు.

దీనికి సంబంధించి త్వరలో అధికారులు విచారణ చేపట్టనున్నారు. తల కొండపల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీలో రూ. 9 లక్షల అవినీతి జరిగిందని గ్రామస్థులు ఫిర్యాదు చేయటంతో.. అధికారులు విచారణ సిద్దమయ్యారు. హయత్‌నగర్ మండలం రాగన్నగూడ పంచాయతీలో రూ.2 లక్షలు, ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లిలో 1.70 లక్షలు, యాచారం మండలం గడ్డమీది మల్లయ్య గూడలో రూ. లక్ష దుర్వినియోగం అయినట్లు అధికారులు గుర్తించారు. అవినీతికి పాల్పడిన కొన్ని పంచాయతీల్లో ఇప్పటికే డబ్బులను రికవరీ చేయటం జరిగింది. అందు లో హయత్‌నగర్ మండలం తుర్కఎంజాల్ గ్రామ పంచాయతీలో రూ. 2.40 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలో రూ. 51 వేయి రికవరీ చేశారు.

బండ్లగూడలో మింగేసిన రూ. 98,48,993

రాజేంద్రనగర్ మండలం బండ్లగూడ జాగీర్ గ్రామ పంచాయతీలో రూ.98,48,993 నిధులు దుర్వినియోగం జరిగింది. అదేవిధంగా రూ. 2,18,24,524 అభ్యంతకర ఖర్చులు చేసినట్లు అధికారులు ప్రాథమిక విచారణంలో గుర్తించారు. సర్పంచ్ గంగని హరికృష్ణ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఎంపీటీసీ, వార్డు సభ్యులు 2017 ఏప్రిల్ 17న జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన అధికారులు విచారణ చేపట్టారు. అదే నెల 26వ తేదీనా అధికారులు చేసిన ప్రాథమిక విచారణలో రూ. 98,48,993 నిధులు దుర్వినియోగం చేసినట్లు తేలింది. అదే విధంగా రూ.2,18,24,524 కోట్లను అభ్యంతరకర ఖర్చులు చేసినట్లు నిర్ధారించారు. పంచాయతీరాజ్ చట్టం 249 ప్రకారం అధికార దుర్వినియోగం పాల్పడిన సర్పంచ్‌పై చర్యలు తీసుకునేందుకు సంజాయిషీ కోరుతూ షోకాజ్ నోటీసు జారీచేయటం జరిగింది.

పది రోజుల్లో జవా బివ్వాలని... నిర్ణీత గడువులోగా జవాబు రాకుంటే.. చట్ట రీత్య చర్యలు తీసుకోవటం జరుగుతుందని నోటీసులో స్పష్టం చేశారు.

అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు

డీపీవో పద్మజ

అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు. జిల్లాలో కొన్ని పంచాయతీల్లో లెక్కలు తప్పాయి. ఇష్టానుసారంగా ప్రభుత్వ నిధులు ఖర్చు చేశారు. ఖర్చు చేసిన నిధులకు సంబంధించి లెక్కలు లేవు. బండ్లగూడ జాగీర్ పంచాయతీ సర్పంచ్ కోటి రూపాయలు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అలాగే మరో రూ.2 కోట్ల నిధులకు సంబంధించిన అభ్యంతరకర ఖర్చు చేశారు. సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయటం జరిగింది. లెక్కలు చూపకుంటే.. డబ్బులు రికవరిచేస్తాం.

జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కందుకూరు: మండల పరిదిలోని నేదునూరు గ్రామంలో గల ఆదర్శ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీధర్ కోరారు. బుధవారం కళాశాలలో ఆయన మాట్లాడారు. 2017-18 విద్యాసంవత్సరానికి గాను ఎంపీసీలో 25 కాలీలు ఉన్నాయన్నారు. బైపీసీలో 9, ఎంఈసీ లో 30 సీట్లు కాలీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలకు నేరుగా వచ్చి దరకాస్తు చేసుకోవాలని సూచించారు.

సమస్యలతో విద్యార్థుల సతమతం

కందుకూరు: మండల పరిదిలోని కందుకూరు ఉన్నత పాఠశాల(బాలురు)లలో అన్ని సమస్యలే.. పాఠశాలలో కంప్యూటర్ విద్యా ప్రమాణాలు పూర్తిగా స్థంభించి పోయాయి. మంచినీటి సరఫరా లేక విద్యార్థులు ప్రతి నిత్యం అవస్థలు ఎదుర్కోవలసి వస్తోంది. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని కందుకూరు, దెబ్బడగూడ, కొత్తగూడ, మహ్మద్‌నగర్, అన్నాజిగూడ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 320మంది విద్యార్థులు 6నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. వారికి మౌలిక వసుతులను కల్పించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపిస్తున్నారు. పాఠశాలకు మంచినీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చూపడంతో విద్యార్థులు తిన్నాక పాఠశాలకు వెలుపల ఉన్న మినిట్యాంకు వద్ద ప్లేట్లను కుడుక్కోవలసి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో పెట్టిన మొక్కలను రక్షించుకోవడానికి పాఠశాలకు కనీసం గేటును కూడా ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ ద్వారా మూడు సంవత్సరాలుగా 10లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ పరికరాల ద్వారా విద్యాభ్యాసం చేయడానికి ప్రత్యేకంగా ఉపాధ్యాయుడిని నియమించకపోవడంతో సుమారు 20కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో ఉన్నత విద్యాప్రమాణాలకు విద్యార్థులు దూరమౌతున్నారు.

● నిరూపయోగంగా కంప్యూటర్ గది ● విద్యాప్రమాణాలకు దూరమవుతున్న విద్యార్థులు


నీళ్లు లేక పాఠశాల బయట ప్లేట్‌లను కడుగుతున్న విద్యార్థులు


తాళం వేసి ఉన్న కంప్యూటర్ గది

మైదానం లేక ఇబ్బందులు

పాఠశాలల్లో మైదానం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాధుడు కరువైయ్యారు. మండల కేంద్రంలోని బాలికల, బాలురుల ఉన్నత పాఠశాలల్లో 500మంది విద్యార్థులు ఉన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మండల కేంద్రంలో మిని స్టేడియాన్ని నిర్మించినా దాని నిర్వాహన చేపట్టలేని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి. దీంతో విద్యార్థులు ప్రతినిత్యం అవస్థలు పడుతున్నారు. కందుకూరు గ్రామంలో ఉన్న బాబికల, బాలురుల ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసినప్పటికీ అందులో మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. ప్రస్తుతం కంప్యూటర్ రంగంలో రానించాల్సిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం లేదు. ఆ పాఠశాల్లో ప్రత్యేకంగా కంప్యూటర్ అధ్యాపకుడిని నియమించాలి.

-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి భాస్కర్

'రైతుల సంక్షేమనికి పెద్దపీట'


వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న కిసాన్ మోర్చ నాయకులు

శంషాబాద్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమనికి పెద్దపీఠ వేసిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేంరాజ్‌యాదవ్, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రంపల్లి లక్ష్మయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం బీజేపీ ప్రధాన కార్యాలయంలో రైతు పంచాయతీ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు మరింత చేయూతనివ్వలనే ఉద్దేశ్యంతో 'రైతు పంచాయతీ' అనే పథకం ద్వారా ఈ నెల 28వ తేదిన తుక్కుగూడలో రైతు పంచాయతీ ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. అయితే అందులో రైతులు, కూరగాయల వ్యాపారులు, బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీజేపీ బలోపేతం చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ పాపయ్యగౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి బోజిరెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్‌గౌడ్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'పది రోజుల్లో మొక్కలందిస్తాం'

శంషాబాద్: రాయన్నగూడ గ్రామంలో పది రోజుల్లో ఈతమొక్కలు నాటిస్తానని శంషాబాద్ తహసీల్దారు సురేష్ కుమార్ గౌడ సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. వీఆర్‌వో జగదీశ్వరి ఆ గ్రామ సర్పంచ్ భర్త భిక్షపతిని, తదితరులతో కలిసి 2వేల ఈత చెట్లను పీకి వేయించగా గ్రామస్థులు, గౌడసంఘం సభ్యులు మంగళవారం పెద్ద ఎత్తున మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. కాగా ఈ విషయమై చర్య తీసుకోవాని డిమాండ్ చేస్తూ బుధవారం గౌడసంఘం సభ్యులు తహసీల్దారు సురేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దారు పది రోజుల్లో ఈత మొక్కలు నాటించడానికి స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. రాయన్నగూడ గ్రామంలో కొందరు వ్యక్తులు ఇసుక దందా చేస్తున్నారని, వారికి రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని వారిని విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, లక్ష్మయ్య, సురేందర్, శ్రీకాంత్, భాను, సుదర్శన్‌గౌడ్, అశోక్‌గౌడ్, జయేందర్‌గౌడ్, మహేందర్, శివ, మహేందర్, మహేశ్, సంతూ, జగదీశ్‌గౌడ్, శ్రవణ్, స్వరాజ్ గౌడ్, పీ. నర్సింహ్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ కశాశాలల్లోనే మెరుగైన విద్య'

శంషాబాద్: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని శంషాబాద్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రద కోరారు. బుధవారం ఆ కళాశాలో 'ఫ్రెషర్స్‌డే' ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో తర్పిదు పొందిన లెక్చరర్లు ఉంటారని, విద్యార్థులకు బోధన సరిగా జరుగుతుందన్నారు. ఎంపీపీ చెక్కల ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడు కళాశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కే. రాధ, తయ్యాజొద్దీన్, సుభాష్‌చంద్ర, సురేష్, శేఖర్, లలిత, వినోద్‌కుమార్, లాలూ, జగన్మోహన్, ప్రభాకర్, వెంకటేష్, శరణ్య, గణేశ్, గోపాల కృష్ణ, పరమేష్, పావని, దుర్గా కృష్ణకుమార్, చంద్రకళ, మణిలమ్మ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, మనోహర్‌రెడ్డి

కందుకూరు: మారుమూల గ్రామాలను అభివృద్ధి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు గ్రామ సమీపంలోని సాయిరాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో కందుకూరు, మహేశ్వరం మండలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో నెలకొల్పనున్న ఫార్మసిటీతో అనేక మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. జాతీయ రహదారికి అనుకొని ఉన్న మహేశ్వరం కందుకూరు, కడ్తాల్, అమనగల్లు, కల్వకూర్తి, తలకొండపల్లి, మండలాలను మరింత అబివృద్ధి పర్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలతో పాటు గ్రామాల్లో కొత్తగా నెలకొల్పుతున్న వెంచర్లను హెచ్‌ఎండీఏ అనుమతులు తప్పనిసరిగ్గా తీసుకోవాలన్నారు. మహేశరం నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి చేపడుతున్న సేవాకార్యక్రమాలు నచ్చాయన్నారు. వ్యాపారులు సొంత లాభాలను ఆశించడం సర్వసాధారనమని కానీ మనోహర్‌రెడ్డి సేవాకార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు మండల పరిధిలో నిరుపేద కుటుంబాలకు 2వేల మందికి 60గజాల చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మన్నె జేయేందర్‌ముదిరాజ్, నాయకులు సత్యనారాయణరెడ్డి, సధానంద్‌గౌడ్, రాజారెడ్డి, మధుసుధన్‌రెడ్డి, మన్నె నరేందర్‌ముదిరాజ్, కర్రె క్రిష్ణయ్య, సామ ప్రతాప్‌రెడ్డి, ఎగిరిశెట్టి నర్సింహా, గొర్రెంకల యాదయ్య, మేకల రవీందర్‌రెడ్డి, అశోక్‌కుమార్,శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

'గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

శంషాబాద్: మండల కేంద్రం శంషాబాద్ గ్రామపంచాతీ కార్యాలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జనం, మండపాల ఏర్పాటుపై ఆయా పార్టీల నాయకులతో చర్చించారు. సర్పంచ్ సిద్దేశ్వర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పంచాయతీ సిబ్బంది గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'దైవచింతనతో ముందుకు సాగాలి'

కందుకూరు: దైవ చింతనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని టీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కొత్త మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు గ్రామ పంచాయితీ పరిధిలో సాయిబాబ దేవాలయ నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ మన్నె జేయేందర్‌ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంత అభివృద్ధికి సహకారం అందించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తాము కొత్తగా హెచ్‌ఎండీఏ అధికారుల అనుమతితో ఏర్పాటు చేసిన వెంచర్‌లో 230గజాల(22లక్షల విలువ) గల ప్లాటును ఉచితంగా కేటాయించి గ్రామస్థుల సహకారంతో సాయిబాబ దేవాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కొత్తగూడ, గుమ్మడవెళ్ళి, రాచులూరు, నేదునూరు,దెబ్బడగూడ గ్రామాల సర్పంచ్‌లు ఆర్ యాదయ్య, మస్కు బాబు, కళ్ళెం జయ్యమ్మసదానంద్‌గౌడ్, పెద్దిటి యాదిరెడ్డి, డి.జంగయ్య, ఎంపీటీసీలు హన్మంత్ రెడ్డి, కొత్తగూడ సర్పంచ్ కె.పాండుగౌడ్, నాయకులు సత్యనారాయణ, ధామోదర్‌గౌడ్; విఘ్నేశ్వర్‌రెడ్డి, నరేందర్‌ముదిరాజ్, విష్ణు, క్రిష్ణ, యాదయ్య, శేఖర్‌గౌడ్, సంజీవరెడ్డి, నర్సింహా, టీడీపీ, బీజేపీ పార్టీల మండల శాఖల అధ్యక్షులు సత్తయ్య, మల్లారెడ్డి, అంజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగన్, నిర్వాహకులు రాజారెడ్డి, మధుసుధన్‌రెడ్డి, నవతరం యూత్ సభ్యులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


సాయిబాబా దేవాలయానికి శంకుస్థాపన చేస్తున్న మనోహర్‌రెడ్డి

మట్టి గణపతులనే పూజిద్దాం: మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర

షాద్‌నగర్ టౌన్: వినాయక చవితిని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని ప్రజలు విధిగా మట్టి గణపతులనే పూజించాలని మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర బుధవారం కోరారు. మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా వార్డుల వారీగా మట్టి గణపతులను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వాతావరణాన్ని కలుషితం చేస్తాయని, మట్టి విగ్రహాల ద్వారా ఎలాంటి అవాంతరాలు జరగవని తెలిపారు. మానవాళి మనుగడకు ముప్పు కలిగించే రంగుల విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలనే మండపాల్లో ప్రతిష్ఠించాలి. ప్రజలకు ఏమాత్రం ఇబ్బందికలుగకుండా వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని పట్టణవాసులకు విజ్ఞప్తి చేశారు.



ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి

ఎస్. మధుసూదన్, రూరల్ సీఐ

కొత్తూర్: వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు పోలీసుల శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్‌తో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: గణేషుడిని ప్రతిష్ఠించేందుకు ఎవరి అనుమతి తీసుకోవాలి?

జ: ఏసీపీ గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్లలో గానీ విధిగా అనుమతి తీసుకోవాలి. విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా జతచేయాలి.

ప్ర: డీజేలకు అనుమతి ఉందా?

జ: డీజేలకు అనుమతి లేదు. బాక్స్ స్పీకర్లకు మాత్రమే అనుమతిస్తాం.

ప్ర: నిర్వాహకులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ: రాత్రి సమయాల్లో తప్పనిసరిగా ఇరువురు నిర్వాహకులు మండపంలోనే నిద్రించాలి. నిమజ్జనం అయ్యే వరకు నిర్వాహకులే బాధ్యత వహించాలి.

రూ.1.80లక్షల రుణాల మంజూరు

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్-చౌదరిగూడ మండలాల్లోని 48 మహిళా సంఘాలకు రూ.1.80 లక్షల రుణాలను మంజూరు చేసినట్లు మండల మహిళా సమాఖ్య ఏపీఎం యాదగిరి తెలిపారు. బుధవారం ఐకేపీ భవనంలో ఆంధ్రాబ్యాంకు, ఏపీజీవీబీ అధికారులు మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు చేతి వృత్తులు, జీవనోపాధుల నిమిత్తం రూ.1.80 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

'ఆదేశాలు బేఖాతర్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

షాద్‌నగర్ టౌన్: పట్టణంలోని మల్లికార్జునకాలనీలో గల మున్సిపల్ పార్కులో నిబంధనలకు విరుద్ధంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, వారిపై తగిన చర్య తీసుకోవాలని కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బుధవారం మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందించారు. గత సంవత్సరం వినాయకచవితికి విగ్రహం ఏర్పాటు చేసిన సమయంలో గొడవలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఈ విషయమై మున్సిపాలిటీ నుంచి పార్కులో ఎలాంటి విగ్రహాలు ప్రతిష్ఠించరాదని, జాతీయ జెండాను సైతం ఎగురవేయరాదని నోటీస్ జారీ చేశారని తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సురేష్‌కుమార్, సంజీవరాయుడు, శ్రీనివాసులు, నందు, అశోక్, బుగ్గన్న తదితరులున్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కేశంపేట: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఇప్పలపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్‌లో 13 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, సర్పంచ్ కృష్ణవేణి వెంకటేష్, ఎంపీటీసీ మంద మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మ, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, వెంకటేష్, యాదగిరిరావు, ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌నాయక్, అందెబాబయ్య, పెంటయ్య, దేవేందర్‌యాదవ్, ఎంపీడీవో పద్మజ, ఈవోఆర్డీ మనోహర్‌రెడ్డి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిరాణ దుకాణం ప్రారంభం

పాపిరెడ్డిగూడకు చెందిన రాజేందర్‌జీ సారాయి విక్రయిస్తూ బైండోవర్ కావడంతో ఎక్సైజ్‌శాఖ వారు రెండు లక్షల రూపాయలను రుణంగా ఇప్పించారు. దీంతో ఆయన కిరాణ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. బుధవారం కిరాణ దుకాణాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంచంద్రమ్మ, ఉపసర్పంచ్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

'నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం'

కొత్తూర్: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని గూడూరు గ్రామంలో 19లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కోసం విశేషంగా నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు చేయని వాగ్దానాలు నేడు నెరవేరుస్తూ దేశ, విదేశాల నాయకులతో అభినందనలు పొందుతున్నారని గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ రాములు, తహసీల్దార్ శకుంతల, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మ, వైస్‌చైర్మన్ జిల్లెల వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీర్లపల్లి శంకర్, అందెబాబయ్య, ఎంపీటీసీ సభ్యులు రాధాలక్ష్మణ్, దేవేందర్‌యాదవ్, సర్పంచులు శ్రావణ్‌కుమార్, జగన్, సుజాతశ్రీను, కావలి కృష్ణ, బాల్‌రాజ్, విఠల్ ముదిరాజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రావు, రంగారెడ్డి, మనీల సంజీవ, శ్రీనివాస్, మల్లేష్, సదానందం, దయానంద్, జంగయ్య, రమేష్, పద్మారావు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

'ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి'

కేశంపేట: వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని కేశంపేట ఎస్ఐ డి. బాల్‌రాజ్ తెలిపారు. కేశంపేట మండలంలో ఎక్కడైనా వినాయకుడిని ఏర్పాటు చేసుకుంటనే స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అనుమతులు తీసుకోవాలని వివరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉన్న ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం సాధ్యమైనంత వరకు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల లోపు పూర్తి చేయాలని సూచించారు. డీజేల ఏర్పాటుకు అనుమతి లేదని, చట్టాన్ని అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే స్వాధీనం చేసుకొని, నిర్వాహకుడిని, ఆపరేటర్‌ని, అందుకు సంబంధించిన వ్యక్తులను అరెస్టు చేస్తామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ బాల్‌రాజ్



పీఆర్‌టీయూ కొత్తూరు, నందిగామ మండలాల నూతన కార్యవర్గాన్ని బుధవారం కొత్తూరు ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తూరు మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా విజయ్‌సాగర్, ప్రధానకార్యదర్శిగా నర్సింహ్మరెడ్డి, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా మల్లికార్జున్, మహిళా ఉపాధ్యక్షురాలిగా గీతారెడ్డి, కార్యదర్శిగా గోపాల్‌ను ఎన్నుకున్నారు. అలాగే నందిగామ మండలాధ్యక్షుడిగా పి.రాఘవేందర్, ప్రధానకార్యదర్శిగా రాఘవర్ధన్‌రెడ్డి, అసోసియేటెడ్ బి.కిష్టారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలిగా మాధవీలత, కార్యదర్శిగా సంధ్యారాణిను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గోవర్ధన్ యాదవ్ వ్యవహరించారు. - కొత్తూరు

మూఢనమ్మకాలపై విశ్వాసం వద్దు..

సైంటిఫిక్ స్టూడెంట్ జాతీయ సమన్వయకర్త బైరి సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

షాద్‌నగర్ అర్బన్: సమాజంలోని ప్రతిఒక్కరూ మూఢనమ్మకాలను నమ్మొద్దని కేవలం అవి కల్పితాలని సైంటిఫిక్ స్టూడెంట్ జాతీయ సమన్వయకర్త బైరి నరేష్ అన్నారు. పట్టణంలోని కుంటబడి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బుధవారం పల్లె కరణ్ అధ్యక్షతన విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలు ఇంకా మూఢనమ్మకాలను ఆచరిస్తున్నారని అది సమంజసం కాదన్నారు. చేతబడి, బాణామతి, దెయ్యం, భూతం, మంత్రతంత్రాలు లేవని అవి కొందరు బతికేందుకు సృష్టించినవని పేర్కొన్నారు. దీంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఎందరో శాస్త్రవేత్తలు తమ జీవితాలను కోల్పోయి ఆధారాలతో మానవాళి మనుగడకు అవసరమయ్యే వాటిని సృష్టించారని తెలిపారు. విద్యార్థులందరు గ్రామాల్లో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో యాదగిరి, దుర్గని లక్ష్మణ్, చంద్రశేఖర్, రామకృష్ణ, నందు, సత్యశోధక్, ప్రధానోపాధ్యాయులు కె.రుక్మిణిలక్ష్మీ, ఉపాధ్యాయులు పుష్ప, అబ్దుల్‌మన్నాన్, అనురాధ, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'



ఎంఈవోకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కొత్తూర్: అర్హత లేని ఉపాధ్యాయుల చేత స్థానిక కృష్ణవేణి పాఠశాలలో విద్యాబోధన జరుగుతోందని, పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకుడు ఎర్రోల జగన్, నాయకులు జంగయ్య, జనార్ధన్, రవికుమార్, రాములు, రామచంద్ర, శ్రీకాంత్, వినోద్‌లు కలిసి బుధవారం స్థానిక ఎంఈవో కృష్ణయ్యకు ఫిర్యాదు చేశారు. నకిలీ సర్టిఫికెట్లను చూపిస్తూ, అర్హత లేని ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇట్టి విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వాల్‌పోస్టర్ విడుదల

కొత్తూర్: బహుజన మేధావి డా. కదిరె కృష్ణ రచించిన బహుజన పుస్తకావిష్కరణ 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి షైలారం విశాల్, నాయకులు సురేష్, వంశీ, సంపత్, దిలీప్, నరేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ షాద్‌నగర్ టౌన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన శరత్‌చంద్రబాబు తన తండ్రి స్వర్గీయ జనార్ధన్ జ్ఞాపకార్థం రెండు వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును ఇంద్రానగర్ కాలనీకి బహూకరించారు. బుధవారం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరేందర్‌రెడ్డి ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు క్లబ్ సభ్యులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రంగయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. - షాద్‌నగర్‌టౌన్



వినాయక ఉత్సవాల్లో జాగ్రత్తలు తప్పనిసరి

● రేపటినుంచి ప్రారంభం కానున్న గణనాథుల పూజలు ● మండపాల ఏర్పాటులో నాణ్యమైన సామగ్రి వాడాలి ● విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి ● పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి


నిమజ్జనానికి తీసుకెళుతున్న నిర్వాహకులు(ఫైల్)


ట్రాక్టర్‌లో వినాయక ఊరేగింపు(ఫైల్)

వికారాబాద్(ఫీచర్స్) : శుక్రవారం నుంచి ఊరూ, వాడా అంతటా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. చవితితో ప్రారంభమయ్యే ఉత్సవాలను 9, 11 రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. పండుగ రోజు ప్రతిష్ఠించడానికి వినాయక విగ్రహాల బుకింగ్‌లు నెల రోజుల క్రితం నుంచే మొదలయ్యాయి. పండుగ దగ్గరపడడంతో ఉత్సవ కమిటీల సభ్యులందరూ విగ్రహాల తరలింపు, మండప అలంకరణ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ ఆది దేవుడి పండుగ వేడుకల్లో ప్రతి ఏటా చిన్నపాటి అజాగ్రత్తల కారణంగా ఎక్కడో ఓచోట అపశ్రుతులు చోటుచేసుకుంటున్నాయి. తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల గతంలో పలువురు మృతి చెందిన ఘటనలు కూడా జిల్లాలో జరిగాయి. ఈ నేపథ్యంలో విక్రయ కేంద్రాల నుంచి మండపాలకు వినాయక విగ్రహాల తరలింపు దగ్గర నుండి నిమజ్జనం వరకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఏయే నియమాలను అనుసరించాలనే దానిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఆది దేవుడికీ తప్పని జీఎస్టీ సెగ

● భారీగా పెరిగిన ముడిసరుకుల ధరలు, విగ్రహాల రేట్లు



ఆది దేవుడు వినాయకుడికి కూడా వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సెగ తాకింది. జీఎస్టీ ఎఫెక్ట్‌తో వినాయక విగ్రహాలను తయారీలోవాడే ముడిసరుకుల ధరలు చాలా వరకు పెరిగాయి. జీఎస్టీ కారణంగా గతంలో రూ.200 ఉన్న ప్లాస్టర్ ఆఫ్ పారీస్ బస్తా ధర ప్రస్తుతం రూ.250కి చేరింది. పీఓపీతో పాటు విగ్రహాల తయారీ లోవాడే స్టీలు, ఇతరత్రా సామాగ్రి ధర కూడా చాలావరకు పెరిగింది. దీంతో విగ్రహాల తయారీదారులకు ముడిసరుకులకు అయ్యే ఖర్చు గత ఏడాదితో పోల్చితే బాగా ఎక్కువైంది. ఈ ప్రభావం విగ్రహాల ధరలపై స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో భారీ గణనాథుల విగ్రహాలు సైజును బట్టి రూ.10,000 నుంచి రూ.15,000 వరకు పలికేవి. కానీ ప్రస్తుతం వాటి ధరలు రూ.15,000 నుంచి రూ.20,000 వరకు పలుకుతున్నాయి. దీంతో కొనుగోలుదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. పండుగ దగ్గర పడుతుండడంతో విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కాగా జీఎస్టీ ప్రభావంతో ఈసారి తమకు ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదని వ్యాపారస్తులు చెబుతున్నారు.

పోలీసుల సూచనలు పాటించాలి

- వినాయక ఉత్సవాలను నిర్వహించాలనుకునేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి.
- వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలి. నిమజ్జనం రోజున వారికి సమాచారం ఇవ్వాలి.
- దానివల్ల వారు పరిస్థితిని బట్టి తగు బందోబస్తును ఏర్పాటు చేసే వీలు కలుగుతుంది.
- మైక్ సెట్ల ఏర్పాటుకు అధికారుల నుంచి అనుమతి పొందాలి.
- అనుకోకుండా ఏవైనా ప్రమాదాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.
- రాత్రి 10 గంటల తర్వాత మండపాల వద్ద ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదు.
- రాత్రిపూట మండపంలోనే నిద్రించేందుకు ముగ్గురు వలంటీర్లను ప్రత్యేకంగా నియమించాలి.
- ఎలాంటి గొడవలు, వైషమ్యాలకు తావు లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి.

మండపాలకు విగ్రహాలను చేర్చడంలో జాగ్రత్తలు

- వినాయక చవితి ఉత్సవాల్లో మొదటి ఘట్టం విక్రయ కేంద్రాల నుంచి వాహనాల్లో విగ్రహాలను మండపాలకు తరలించడం.
- ముఖ్యంగా భారీ సైజులో ఉండే గణనాధుల విగ్రహాలను తీసుకువచ్చేందుకు కండిషన్ బాగా ఉన్న వాహనాలనే ఉపయోగించాలి. వాహన డ్రైవర్ అనుభవజ్ఞుడై ఉండాలి.
- ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపరాదు.
- వాహనాన్ని నెమ్మదిగా పోనివ్వాలి. పోటీ వాతావరణానికి తావివ్వకూడదు.
- వాహనంలో ఎక్కువ మంది ఎక్కకూడదు.
- రోడ్డు పొడవునా వాహనం వెళ్లేటప్పుడు పొడవాటి కర్ర సాయంతో విద్యుత్ తీగలను పైకి లేపుతూ అవి విగ్రహానికి తగలకుండా చూసుకోవాలి.
- ఇందుకోసం ప్రత్యేకంగా ఒకరిద్దరు సభ్యులను నియమించాలి. విగ్రహాలను వాహనంలోకి ఎక్కించేటప్పుడు, అదేవిధంగా మండపంలోకి దించేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలి.

నాణ్యమైన సామగ్రి వాడాలి

- గణనాధులు కొలువుదీరేందుకు ఏర్పాటుచేసే మండపాలు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- నిర్మాణానికి ఉపయోగించే కర్రలు, రేకులు ఇతర సామాగ్రి నాణ్యతగా ఉండేలా చూడాలి.
- గాలిదుమారం వచ్చినపుడు, భారీ వర్షాలు కురిసినపుడు మండపం కూలిపోయే ప్రమాదం ఉంటుంది.
- గణనాధుడి ప్రతిమ వద్ద అనుక్షణం దీపాలు వెలుగుతుంటాయి కాబట్టి దగ్గరలో వస్త్రాలు, పూలదండలు, అలంకార సామాగ్రి, పెట్రోల్, కిరోసిన్ వంటి ఇంధనాలు ఉంచకూడదు.
- రహదారికి అడ్డంగా మండపాలను ఏర్పాటు చేస్తే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతాయి.
- సాధ్యమైనంతవరకు రోడ్లకు కొంచెం దూరంలో ఏర్పాటు చేయడం మంచిది.
- ఏదైనా ఖాళీ స్థలంలో మండపాలను ఏర్పాటు చేయదలచుకుంటే ముందుగా ఆ స్థలం యజమానితో సంప్రదించి అనుమతి తీసుకోవడం మంచిది.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తపడాలి

- మండపాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు.
- దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
- అధికారికంగా విద్యుత్ కనెక్షన్ ఉన్నట్లయితే సంబంధిత సిబ్బంది వచ్చి పరిశీలించి ప్రమాదాలు జరగకుండా వైరింగ్ చేసి కనెక్షన్ ఇస్తారు.
- చాలామంది నిర్వాహకులు అనధికారికంగా మండప సమీపంలోని స్థంభాల నుంచి లాగిన విద్యుత్ తీగలకు వైరింగ్ కలిపి తద్వారా విద్యుత్ సరఫరా జరిగేలా తాత్కాలిక ఏర్పాటు చేసుకుంటారు.
- ఇందులో ఏవైనా పొరపాట్లు జరిగితే విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది.
- కాబట్టి నిపుణుల ఆధ్వర్యంలో కనెక్షన్ తీసుకోవడం అత్యంత శ్రేయస్కరం. ముందు జాగ్రత్త చర్యగా మండపాల వద్ద మంటలను ఆర్పే సాధనాలను అందుబాటులో ఉంచుకోవాలి.

నిమజ్జన సమయంలో

- ఉత్సవాల అనంతరం వినాయక నిమజ్జన సమయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలి.
- ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
- కోలాటాలు, భజనలు, సాంప్రదాయక ఆట, పాటలతోనే నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచిది.
- చిన్నపిల్లలు, ఈత రాని వారిని చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా వారి కుటుంబ సభ్యులు కట్టడి చేయాలి.
- సాధ్యమైనంతవరకు చీకటి పడకముందే ఈ కార్యక్రమం ముగించడం శ్రేయస్కరం.

మధ్యాహ్న భోజనానికి కూరగాయల మంట

● ఆకాశాన్నంటిన ధరలు
● పప్పు సాంబారుతోనే విద్యార్థులకు వడ్డింపు
● వంటలో కనిపించని టమాట


మధ్యాహ్న భోజనం తింటున్న బాలికలు(ఫైల్)

యాచారం : కూరగాయల ధరలు అమాంతం పెరగడంతో మధ్యాహ్న భోజనంపై తీవ్ర ప్రభావం పడింది. పథకం అమలవుతున్న అన్ని పాఠశాలల్లో ప్రస్తుతం నిర్వాహకులు కూరగాయలు వండేందుకు నానా తంటాలు పడుతున్నారు. గత రెండు నెలలుగా కూరగాయల ధరలు పెరగడం మూలాన విద్యార్థులకు పప్పు, సాంబారుతో సరిపుచ్చుతున్నారు. పలుచోట్ల చింతపండుతో పచ్చిపులుసుతో కాలం వెల్లదీయక తప్పడం లేదు. కూరగాయల ధరలు పెరగడంతో వంట వారు కూరగాయల జోలికి వెళ్లడం లేదు. యాచారం మండలంలోని 20 పంచాయతీల్లో 50పాఠశాలలున్నాయి. పదకొండు జడ్పీ ఉన్నత పాఠశాలలున్నాయి. 50పాఠశాలల్లో 2,260 మంది బాలురు, 2,719మంది బాలికలు, మొత్తం 4,979మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు కేవలం పేద విద్యార్థులు వస్తున్నారు. వారిని గమనంలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందుతుంది. ఈ క్రమంలో వారంలో మూడురోజులు పప్పు, సాంబారుతో సహా ఉడకబెట్టిన కోడిగుడ్డు మరో రెండు రోజులు కూరగాయలు, మిగిలిన ఒక రోజు ఆకుకూరలు వండి వడ్డించాలి. ప్రస్తుతం కూరగాయల ధరలు పెరగడంతో మెను ప్రకారంగా భోజనం పెట్టలేకపోతున్నారు. అంతా వారి ఇష్టానుసారంగా వండిపెడుతున్నారు. కూరగాయల ధరలు అందుబాటులో లేకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రత్యామ్నాయం వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రతి పాఠశాలలో సాంబారుతోనే కాలం వెల్లబుచ్చుతుండడం విశేషం. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వమే పౌరసరఫరాల శాఖ ద్వారా నేరుగా పాఠశాలలకే బియ్యం అందిస్తున్నారు. ఒక్క విద్యార్థికి 4.18రూపాయలు, 6 నుంచి 10తరగతి వరకు పూటకు 6.18 రూపాయలు వెచ్చిస్తుంది. వాటికి తోడుగా అదనంగా కోడిగుడ్డుకు 4రూపాయలు చెల్లిస్తుంది. కాగా నేడు కిలో టమాటా 110రూపాయలు, వంకాయ కిలో 50రూపాయలు, బెండకాయ కిలో 45రూపాయలు, బీరకాయ కిలో 38రూపాయలు, సొరకాయ కిలో 52రూపాయలు, చిక్కుడు కిలో 35రూపాయలు, పచ్చిమిర్చి కిలో 100రూపాయలకు విక్రయిస్తున్నారు. కూరగాయల ధరలు పెరగడం కారణంగా ఎలా పెట్టాలో తోచడం లేదని వంట వారు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆందోళన చెందారు. కూరలో టమాటా పెట్టడం మానేశారు. కూరగాయల కొనుగోలుకు అప్పులు చేస్తున్నామని వంటవారు చెప్పారు. మేడిపల్లి నక్కర్త జడ్పీ ఉన్నత పాఠశాలలో 421మంది, గున్‌గల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 435మంది బాలబాలికలు ఉన్నారు. ఈ పాఠశాలల్లో మెనూ ప్రకారంగా ఒక విద్యార్థికి 75గ్రాముల కూరగాయలు అవసరమవుతాయి. పప్పు, సాంబారు, చారు అయితే 30గ్రాముల పప్పు మధ్యాహ్న భోజన వంటలో వినియోగించాలి. నూనె 8గ్రాములు వాడాలి. కూరగాయలు వండిన రోజు 31.5 కిలోల కూరగాయలు, ఈ లెక్కన 421మంది విద్యార్థుల కూరల ఖర్చు కోసం నిర్వాహకులకు 3వేల రూపాయలు అవుతుండగా వారికిచ్చే మొత్తం 2,583 రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది.

సకల కళా కోవిదుడు.. డీవీవీఎస్

కవిగా.. గాయకుడిగా..
ఉపాధ్యాయుడిగా..
వ్యాఖ్యాతగా..
పలువురు ప్రముఖులచే
ప్రశంసలు, సన్మానాలు

షాద్‌నగర్‌టౌన్: ఒక మనిషి ఒకే కళలో ఆరితేరి ఉంటే అతన్ని కళాకారుడు అంటారు. ఒకే మనిషి సకల కళల్లో నైపుణ్యం ప్రదర్శిస్తే అతన్ని సకల కళా కోవిధుడు అంటారు. ఈ కోవకు చెందిన వారే షాద్‌నగర్ పట్టణానికి చెందిన డీవీవీఎస్ నారాయణ (దీక్షితుల వీర వేంకట సత్యానారాయణ). ప్రముఖ కవి, రచయిత, గాయకుడు, వ్యాఖ్యాతగా తనదైన శైలిలో పలువురిని అలరిస్తూనే ఉపాధ్యాయుడిగా కొనసాగి ప్రస్తుతం ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు తాను స్వయంగా రచించిన స్టడీ మెటీరియల్స్‌ను దాతల సహకారంతో ఉచితంగా అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా తనదైన ముద్ర వేసుకుంటున్నారు డీవీవీఎస్ నారాయణ. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లోని పలు పట్టణాల్లో 1074 వేదికల ద్వారా పలు రకాల ప్రదర్శనలిచ్చి పలువురు ప్రముఖులచే శభాష్ అనిపించుకున్నారు.

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన స్వర్గీయ సూర్యప్రకాశ శాస్త్రి, రుక్మిణి దంపతుల కుమారుడైన నారాయణ బీ.కాం, బీ.ఏ, ఎం.ఏ బీఎడ్ పూర్తి చేసి 1979లో పాలమూరు జిల్లాకు తరలి వచ్చి షాద్‌నగర్, పెబ్బేర్, వనపర్తి, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఆంగ్లోపన్యాసకునిగా పనిచేశారు. చిన్నతనం నుంచి పాటలంటే ఎంతో మక్కువ గల నారాయణ పలు వేదికలపై ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలు పాడి అలరించారు. అలాగే రచనలు చేయడమంటే ఎంతో ఇష్టమైన నారాయణ యండమూరి వీరేంద్రనాథ్‌ను స్ఫూర్తిగా తీసుకుని నేటివరకు పలు కథనాలు, కవితలు, నవలలు, వ్యాసాలు, సినీ గీతాల సంకలనాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల కోసం పలు సబ్జెక్టులకు సంబంధించి స్టడీ మెటీరియల్స్‌ను స్వయంగా రచించారు. నారాయణ రాసిన కవితలు, వ్యాసాలు ఆంధ్రజ్యోతి, బాలజ్యోతి, ఆంధ్రభూమి, నవ్య, బాలమిత్ర తదితర పుస్తకాల్లో ప్రచురితమయ్యాయి. తాను మొట్టమొదటగా రచించిన స..రి..గ..మ...కథ 1987లో ఆంధ్రజ్యోతి వీక్లీలో ప్రచురితం కావడం విశేషం. అంతే కాకుండా పిల్లల కథలు, తెలుగు-ఆంగ్ల వ్యాకరణాలు, పోటీ పరీక్షల పుస్తకాలను రచించిన నారాయణ పట్టణానికి చెందిన ప్రముఖులు బండారి రమేష్, పాతూరి వెంకట్రావు, చెంది మహేందర్‌రెడ్డిలతో పాటు అమెరికాలో ఉండే తన స్నేహితులైన తిలక్‌ల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ఉచితంగా అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల పుస్తకాలను పేద విద్యార్థులకు అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. అంతే కాకుండా ఆలిండియా రేడియో, సప్తగిరి టీవీ, హెచ్‌ఎం టీవీ, మహా టీవీ ఛానళ్ళలో నారాయణ సంభాషణలు, కథానికలు ప్రసారమయ్యాయి.



ప్రముఖ సినీ గాయని ఎస్ జానకితో నారాయణ (ఫైల్)



తాను రచించిన స్నేహమేరా జీవితం పుస్తకావిష్కరణలో (ఫైల్)

అవార్డులు- సత్కారాలు...

సకల కళల్లో ఆరితేరిన నారాయణ పలు ప్రాంతాల్లో ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి, ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వర్ రావు, ప్రముఖ గాయకులైన ఎస్పీ బాలసుబ్రమణ్యం, ఎస్. జానకి, రామకృష్ణ, ఆనంద్, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి, అప్పటి పాలమూరు జిల్లా కలెక్టర్ అనంతరాం, అప్పటి మంత్రి చిన్నారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలు స్వచ్ఛంద సంస్థల నుంచి పలు రకాల సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు.



తాను రచించిన గీతాల సంకలనాన్ని డాక్టర్ సి. నారాయణరెడ్డికి అందిస్తున్న డీవీవీఎస్ (ఫైల్)



ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యంతో ..(ఫైల్)



అప్పటి పాలమూరు జిల్లా కలెక్టర్ అనంతరాం చేతుల మీదుగా షీల్డ్‌ను అందుకుంటున్న నారాయణ (ఫైల్)

కళలను పరిరక్షించడమే ధ్యేయం
డీవీవీఎస్ నారాయణ



నేను నేర్చుకున్న పలు రకాల కళలను పరిరక్షించడంతో పాటు ఉత్సాహవంతులైన యువకులకు తర్ఫీదునివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాను. ప్రాచీన కళలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో వాటి పరిరక్షణ బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలి. పేద విద్యార్థుల కోసం నేను పలు రకాల వ్యాకరణం, పోటీ పరీక్షలు, స్టడీ మెటీరియల్స్‌ను రచించాను. వాటిని దాతల ఆర్థిక సహకారంతో రాష్ట్రంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా అందిస్తున్నాను.

పత్తిపైరుపై వింత పురుగుల దాడి

కాయలను తొలిచేస్తున్న వైనం
బెంబేలెత్తుతున్న రైతులు
పైరును పరిశోధిస్తున్న వ్యవసాయాధికారులు

కేశంపేట: అసలే వర్షాభావం... ఇప్పటికే ఎండిపోయిన మొక్కజొన్న... చెదురుమదురు జల్లులతో కాస్త ఆశాజనకంగా ఉన్న పత్తిపైరుపై వింత పురుగు దాడి చేస్తుండడంతో రైతన్నలు బెంబేలెత్తుతున్నారు. ఎప్పుడూ చూడని పురుగులు కాయలను తొలిచి మొత్తం తినేస్తుందని ఆవేదనకు లోనవుతున్నారు. ఈ సారి కూడా నష్టాలు చవిచూడాల్సి వస్తుందేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేశంపేట మండలంలో వాణిజ్య పంటగా 18,798 ఎకరాల్లో పత్తిని సాగుచేశారు. అయితే పత్తి పైరుపై వింత పురుగులు దాడిచేసి కాయలను తొలిచివేస్తున్నాయి. ఒక్కరోజులోనే కాయను మొత్తం తినేసి నాశనం చేస్తున్నాయి. కాయలపై గుంపులుగా చేరి కాయను తొలిచి లోనికివెళ్లి మొత్తం గుజ్జును తినేస్తున్నాయి. అంతేకాకుండా పూత, గూడపై కూడా వీటి ప్రభావం పడుతుంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో పైర్లపై వింత పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటున్నది. పురుగులకు రెక్కలు ఉండడంతో రైతులు చేనులోకి వెళ్లే సమయంలో ఎగిరిపోతున్నాయి. ఎవరూ లేని సమయంలో తిరిగి కాయలపై వాలి తినేస్తున్నాయి. పురుగుల ఉధృతిని నివారించకపోతే మరిన్ని పైర్లపై దాడిచేసే అవకాశం ఉంది. కేశంపేట మండల వ్యవసాయాధికారి క్షేత్రస్థాయిలో పత్తి పైర్లను పరిశీలిస్తున్నారు. పత్తి పైర్లకు ఆశించిన వింత పురుగులను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు వారు వివరించారు. తక్షణమే వాటి నివారణ కోసం క్లోరోపైరిపాస్ 50ఈసీ 400 మి.లీ, డైక్లోరోపాస్ 200మి.లీ ఎకరాకు పైపాటిగా పిచికారీ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. వింతపురుగులపై పూర్తి సమాచారం వచ్చిన తర్వాత నివారణ చర్యల గురించి వివరిస్తామని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.



పైరును పరిశీలిస్తున్న రైతులు



కాయను తొలిచి తింటున్న పురుగులు



కాయను తొలుస్తున్న వింత పురుగులు

కాయలను నాశనం చేస్తున్నాయి
బిక్కి, బాల్యాతండా



పత్తిపైర్లలో వింత పురుగులు తిరుగుతున్నాయి. అవి కాయలపై వాలి తినేస్తున్నాయి. కాయల లోపలికి వెళ్లి గుజ్జును కూడా తింటున్నాయి. కౌలుకు తీసుకొని పత్తిపైరు పండిస్తున్నా కనీసం కౌలు చెల్లించే డబ్బులు కూడా వచ్చేలా లేవు. అధికారులు మందులను ఇవ్వాలి.

పురుగులు విజృంభిస్తే పంట నాశనమే
శేఖర్‌రెడ్డి, రైతు, తొమ్మిదిరేకుల



వింత పురుగులు పత్తిపైరుపై ఆశించి నష్టం చేస్తున్నాయి. మా గ్రామానికి చెందిన ఠాగూర్ నాయక్ పత్తిపైరులో ఈ వింత పురుగులు విజృంభిస్తున్నాయి. అవి ఇతరుల పైర్లపై ఆశిస్తే నష్టం జరుగుతుంది. వ్యవసాయ అధికారులు వింత పురుగుల నివారణకు సరైన సూచనలు, సలహాలు అందించాలి.

సస్యరక్షణతో పురుగుల నివారణ
గోపాల్‌నాయక్, ఏవో, కేశంపేట



తొమ్మిదిరేకుల, లింగంధన గ్రామాల్లో వింత రెక్కల పురుగులు పత్తి చేలపై ఆశిస్తున్నట్లు గుర్తించాం. అయితే రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పైర్లపై క్లోరోపైరిపాస్ 50ఈసీ 400 మి.లీ, డైక్లోరోపాస్ 200మి.లీ ఎకరాకు పైపాటిగా పిచికారీ చేయాలి.

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ డుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి
2) ఎ	8) డి	14) ఎ
3) డి	9) బి	15) బి
4) ఎ	10) ఎ	16) బి
5) సి	11) ఎ	17) ఎ
6) బి	12) ఎ	18) బి

19) ఎ	27) ఎ	35) సి
20) సి	28) బి	36) బి
21) డి	29) బి	37) డి
22) ఎ	30) ఎ	38) సి
23) సి	31) బి	39) బి
24) బి	32) సి	40) ఎ
